
Volume V - Issue IV
April 2022


UESI
తెలంగాణ

# విద్యార్థి వెలుగు



## సిలువ విలువ

# సంపూర్ణత



దేవుడు మొదటి మానవుడైన ఆదామును పరిపూర్ణుడిగా లేదా ఏ పాపం లేనివాడిగా సృష్టించినప్పుడు అతనికి నిరంతరం జీవించే గొప్ప అవకాశం ఉంది. కానీ దేవునికి వ్యతిరేకంగా పాపం చేసి, ఆ అవకాశాన్ని పోగొట్టుకున్నాడు. తనకు పుట్టిన వారు కూడా ఆ భాగ్యాన్ని కోల్పోయి పాప స్వభావానికి లోనైనారు. అందుకే, ఆదాము, తన సంతానం పాపానికి, మరణానికి పాత్రులైయారని బైబిలు చెబుతుంది. వాళ్లందరూ అపరిపూర్ణులే కాబట్టి, ఆదాము పోగొట్టుకున్నదాన్ని వాళ్లలో ఎవరూ తిరిగి పొందలేకపోయారు.

భవిష్యత్తు మీద ఏ ఆశా లేని ఆదాము, అతని సంతానానికి వారుసులమైన మన పట్ల దేవునికి కనికరం కలిగింది. (యోహాను 3:16) అయినా, దేవుని న్యాయ ప్రమాణాల్ని బట్టి, పాపాల్ని చూసీ చూడనట్లు వదిలేయడం లేదా సరైన ఆధారం లేకుండా క్షమించడం కుదరదు. దేవుడు మానవులను ప్రేమిస్తున్నాడు కాబట్టే పాపాలకు క్షమాపణ పొందడమే కాదు, వాటిని పూర్తిగా తీసేసుకోవడానికి కావాల్సిన న్యాయబద్ధమైన ఆధారాన్ని వాళ్లకోసం ఏర్పాటుచేశాడు (రోమా 5:6-8). న్యాయబద్ధమైన ఆ ఆధారమే విమోచన క్రయధనం.

చరిత్రకారుల ప్రకారం, అన్ని మరణాలలో కెల్లా, సిలువ మరణం చాలా బాధాకరమైనది. ఈ సిలువ మరణం భరించలేని హింసతో కూడుకున్నది. ఇటువంటి భయంకర శిక్షను యేసు అనుభవించాడు. ఎందుకు? ఆయన ఎటువంటి పాపం చేయలేదు. కానీ నీ కోసం, నా కోసం మనకు బదులుగా మన పాపములకు ప్రతిగా పొందవలసిన శిక్షను ఆయన అనుభవించి సిలువలో మరణించాడు.

వాస్తవానికి ఆ సిలువపైన మనం ఉండాలి. కానీ మనకు బదులుగా ఆయన ఉన్నాడు. అటువంటి భయంకరమైన బాధలో ఉన్నా కూడా ఆయన ఇంకా మన గురించే ఆలోచించాడు. మనల్ని క్షమించమని పరలోకపు తండ్రిని వేడుకొన్నాడు. ఏ అవకాశాన్ని అయితే మానవుడు కోల్పోయాడో తిరిగి ఆ నిత్యజీవాన్ని ప్రసాదించుటకు దేవత్వము యొక్క సర్వపరిపూర్ణత కలిగి పాపమూ లేకుండా జీవించి, సిలువపై బలియర్పణగా యేసు క్రీస్తు ప్రభువు తనను తాను అర్పించుకున్నాడు. అంతేకాకుండా, విమోచించబడిన మనమందరికి "ఆయనయందు మీరును సంపూర్ణులై యున్నారు" అని బైబిల్ చెబుతుంది (కొలొస్స 2:10).

కాబట్టి, తిరిగి దేవునికి వ్యతిరేకంగా పాపం చేయకుండా ఇహలోకంలో మన ఘటాలను కాపాడుకొంటూ ఆయనతో నిత్యత్వం గడిపేందుకు ఆయన తిరిగి వచ్చినప్పుడు సిగ్గులేని ముఖంతో ఆయనను ఏదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని ఆయన ఆశిస్తున్నాడు. దేవుడు అట్టి కృపను దయ చేయును గాక!

– కె. జాన్ భూషణం, మేనేజింగ్ ఎడిటర్

# విద్యార్థి వెలుగు

UESI తెలంగాణ

Volume V - Issue IV, April 2022
A publication of the UESI-TS Publication Trust

## విషయ సూచిక


| | |
|---|---|
| ATONEMENT | 4 |
| క్రీస్తు సిలువ మరణం | 6 |
| పరలోక రాజ్యం | 10 |
| రెప్పపాటులో | 13 |
| IT'S ALL FOR GOD'S GLORY | 15 |
| సిలువే నా శరణాయెనురా! | 20 |
| DELEGATING MINISTRY TO OTHERS | 22 |
| సిలువ సాక్షి భారతదేశ అపొస్తలుడు – పరిశుద్ధుడైన తోమా | 26 |
| అంతకు మించి | 29 |


## EDITORIAL BOARD

Editor and Publisher:

Mr. Dasari Rajesh, Hyderabad

Managing Editor:

Mr. K. John Bhushanam, Hyderabad

Litt. Dept. Secretary: Mr. T. Nani Babu, Hyderabad

**Members:**

Mrs. P. Ruth Vinay, Rangareddy

Mr. S. Simon, Hyderabad

Mrs. P. Raja Kumari, Hyderabad

## UESI-TS Account Details

Name - UESI-TS
Bank - State Bank of India
A/C No - **35233350086**
Branch - Bowrampet
IFSC code - SBIN0020437
Kindly inform the office after depositing amount
Ph. 7386598974

## VV & LITERATURE Account Details

Name - UESI PUBLICATION TRUST
Bank - Canara Bank
A/C No - **0624101037187**
Branch - East Maredpally, Secunderabad
IFSC code - CNRB0000624
Kindly inform the office after depositing amount
Ph. 9491595765

**Note:** This account is only for VV & Literature purchases

### Themes for

May'22 - The art of removing and creating habits

June'22 - It changes everything (living simply gives room for love and compassion)

Note: Please send your write-ups on or before 15th of every month to editorvv2018@gmail.com

## పాఠకుల స్పందన....

ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు మనవి. ప్రతినెల వివిలో వచ్చే ఆర్టికల్స్ మీద మీ సూచనలను, నేర్చుకున్న విషయాలు **పాఠకుల స్పందన....** కు editorvv2018@gmail.com లేక 9491595765 (వాట్సాప్) ద్వారా పంపించగలరు



Our old history ends with the cross, our new history begins with the resurrection.

- Watchman Nee

## నూతన సబ్స్క్రిప్షన్ అమౌంట్ వివరాలు

**హార్డ్ + సాఫ్ట్ కాపీ (సంవత్సరానికి)**

విద్యార్థులకు - రూ. 150/-

గ్రాడ్యుయేట్లకు - రూ. 300/-

**హార్డ్ + సాఫ్ట్ కాపీ (లైఫ్ - 10 సం॥రాలు)**

విద్యార్థులకు, గ్రాడ్యుయేట్లకు - రూ. 2000/-

**సాఫ్ట్ కాపీ (లైఫ్ - 10 సం॥రాలు)**

ఓవర్సీస్‌కు మాత్రమే - రూ. 2000/-



# Atonement

- Kodandram

I was jumping with joy, as my grandmother told me that she was taking me to the festival celebration at the outskirts of our town. But she told that, I should always hold her hand as I shouldn't get lost in the large crowd. At the celebration, I saw a goat inside a cage. The cage was tied to the top of a tall cart, so that everyone can see it. They were taking the cart around the temple several times. Thousands of devotees were shouting some slogans. I asked, "Grandma, what are they doing with the goat?" She said, "They are going to kill it to pacify the goddess". I couldn't quite understand at that point of time, but the picture of that goat got imprinted in my mind.

How can God be angry? What is the need to be pacified? We know the story of how sin began. Sin brought us spiritual death, physical death and eternal death (Rom 3:23, Rev 21:8). The anger of God is due to sin (Rom 1:18). Unless Atonement is done, there is no redemption for mankind. And Jesus did it all!


Atonement means an act of repairing something or covering. Propitiation is also similar word. Leviticus 16 talks of the day of atonement which is given by God Himself to stand as a "Type" of the death of our Lord Jesus Christ. It was a day when there was reconciliation between God and man by covering the sins of the people. It was an act of repairing the broken relationship between God and man. On this day, the High Priest made an atoning sacrifice of an animal for the sins of the people. Every year the High Priest would enter the tabernacle and sprinkle the blood on the mercy seat of God in the most holy place. In the New Testament, Jesus became the sacrifice of atonement. Jesus played the role of both the High Priest and the sacrifice as a spotless lamb (Heb 6:20, 1Jn 2:2). Death demanded the God of Justice to bring His sword of Justice onto a sinful being like you and me. But Jesus intervened, took the sword of Justice onto Himself. He took our place. That is calvary. In the death and penalty that Christ paid, God's anger was satisfied. He is our atonement and propitiation.

Cross is not just a substitution but a means of Jesus defeating Satan and death one last time but once for all. His suffering was voluntary. When Jesus cried out "It is finished", it was a cry of victory. In OT, the High Priest coming out of most holy place in the tabernacle indicates God accepting the sacrifice. When Jesus died as an atonement, His resurrection from the dead and entry into heaven shows that God has accepted His atoning death and we are free.

What is our response to this atoning death of our Lord? Believe, worship, proclaim and surrender oneself.

- We don't need to offer sacrifices year after year.
- We need to express our gratitude and worship God, for Jesus did it once for all. We can celebrate God's grace.
- We should proclaim to the whole world, especially to those people groups, who are still sacrificing animals as atonement about "the ultimate atonement of Jesus", through which we all can be saved from sin and death.
- No sacrifice of mine for God's purposes, is big enough. I should give my all for Him.

Kodandram, Hyderabad






# క్రీస్తు సిలువ మరణం

– ఆర్. కరుణ్ కుమార్

**యే**సుక్రీస్తు ఈ భూమిమీద నివసించి 20 శతాబ్దాలు గడచిపోయినప్పటికీ ఆయన మరణం గూర్చి అనేక ప్రశ్నలు తలెత్తుతూనే ఉన్నాయి. వాటిలో ప్రాముఖ్యమైనవి, యేసుక్రీస్తు సిలువలో ఎందుకు చనిపోయాడు? క్రీస్తు తన సిలువ మరణం ద్వారా ప్రపంచానికి, సార్థకం చేసిన గొప్ప విషయం ఏంటి? ఎందుకు క్రీస్తు మరణం విశిష్టమైనది? వీటిని గూర్చిన సమాధానం ఈ లోకపు సాహిత్యం ఏది మనకు ఇవ్వలేదు గాని, దీని గూర్చి స్పష్టమైన, చాలా అధికారపూర్వకమైన సమాచారం దేవుని స్వీయ ప్రత్యక్షతయైన వాక్యం మాత్రమే ఇవ్వగలదు. కాబట్టి, వాక్యాపు వెలుగులో క్రీస్తు సిలువ మరణాన్ని ఈ వ్యాసం ద్వారా అర్థం చేసుకుందాం.

### క్రీస్తు సిలువ మరణం – ప్రాముఖ్యత

- యేసుక్రీస్తు పాపపరిహారం నిమిత్తం సిలువ మరణం పొందాలని సృష్టి ఆవిర్భావించక ముందే, అంటే మానవుని పతనానికి ముందే అనాదికాలంలోనే నిర్ణయించబడింది కానీ, అనుకోకుండా హఠాత్తుగా యేసుక్రీస్తుకు సిలువ మరణం సంభవించలేదు. (అపొ 2:23; 4:27–28)
- పాత నిబంధన కాలంలో సాదృశ్యంగా చూపబడింది

1. దేవుడు ఆదాము హవ్వలకు తొడిగించిన చర్మపు చొక్కాయిలు ద్వారా (ఆది 3:21)
2. అబ్రాహాము ఇస్సాకును బలి ఇచ్చిన సన్నివేశం (ఆది 22:10–18)
3. ఇశ్రాయేలీయులు ఐగుప్తులో ఆచరించిన పస్కా పండుగకు (నిర్గ 12:1–28)
4. ధర్మశాస్త్రంలో ఆజ్ఞాపించిన బల్యర్పణలకు (లేవి 1–5)
5. ప్రాయశ్చిత్తార్థ దినమునకు (లేవి 16)

- పాతనిబంధన లేఖానలల్లో ప్రవక్తలచే ప్రవచించబడింది

1. క్రీస్తు 30 వెండి నాణ్యాలకు అమ్మబడతాడాని (జెకర్యా 11:12)
2. ఆయనను అప్పగిస్తారని (కీర్తన 41:9)
3. ఆయన సిలువ మరణం భరిస్తాడాని (కీర్తన 22)
4. యేసుక్రీస్తు శ్రమలు గూర్చి (యెషయా 53)
5. అభిషిక్తుడు అనగా క్రీస్తు 69వారాలకు తీసివేయబడతాడని (దాని 9:26)

- మానవుడు ఏ శరీరంతో పాపం వలన వచ్చిన మరణభయాన్ని జీవితకాలమంత అనుభవిస్తున్నాడో దానినుండి విడిపించడానికి క్రీస్తు కూడా అదే పాపశరీరకారాన్ని ధరించుకొని పాపంలేనివానిగా, తన శరీరమందు ఆ పాపశిక్షను అనగా సిలువ మరణాన్ని అనుభవించడానికి ఆయన ప్రత్యక్షమయ్యాడు (హెబ్రీ 2:14, రోమా 8:4, 1 యోహా 3:5, 4:10).

> "రాబోయే నిత్యత్వంలో అనగా పరలోకంలో సిలువవేయబడిన క్రీస్తు (వధింపబడిన గొఱ్ఱెపిల్ల) మనముందు ప్రత్యక్షం కాబోతున్నాడు.

- క్రీస్తు తన సిలువ మరణం గూర్చి ముందుగానే ప్రస్తావిస్తూ ఆయన అనేక హింసలు పొంది, చంపబడి, మూడవ రోజున లేస్తానని ఉద్దేశపూర్వకంగా తన శిష్యులకు చెప్పాడు. (మత్త 16:21, మార్కు 9:31, లూకా 18:31)
- యేసుక్రీస్తు సిలువ మరణం చారిత్రిక సత్యం. అది చరిత్రలో ఆవిష్కరించబడింది. సువార్తలు దాని సుస్పష్టం చేసాయి. ( మత్త 27, మార్కు 15, లూకా 23, యోహా 19) అంతేకాకుండా క్రీస్తు సిలువలో మరణించి సమాధి చేయబడి తిరిగి లేచాడని అపొస్తులులు సాక్ష్యం ఇచ్చారు. (అపొ 2:23, 3:15)
- సువార్త ప్రకటనలో అత్యంత ప్రాముఖ్యమైన ప్రాధిమిక మౌలిక సత్యం క్రీస్తు సిలువ మరణం. యేసుక్రీస్తు మన పాపాలనిమిత్తం చనిపోయాడు అనే సత్యం సువార్తతో ముడిపడి ఉంది. కాబట్టి క్రీస్తు సిలువ మరణం లేకుండా సువార్త లేదు. (1 కొరి 15:1-3).
- రాబోయే నిత్యత్వంలో అనగా పరలోకంలో సిలువవేయబడిన క్రీస్తు(వధింపబడిన గొఱ్ఱెపిల్ల) మనముందు ప్రత్యక్షం కాబోతున్నాడు. ఆయన మనకొరకు చేసిన గొప్ప సిలువ త్యాగానిబట్టి ఆయనను మనం నిత్యత్వాంలో ఆరాధించబోతున్నాము. (ప్రక 5:8-12)

## క్రీస్తు సిలువ మరణం - ఆవశ్యకత

- దేవుడు పరిశుద్ధుడు, స్వభావసిద్ధంగా ఆయన నీతిన్యాయాలకు రాజీపడనివాడు గనుక మానవుడు దేవునికి విరోధంగా చేసిన పాపానికి దేవుని ఉగ్రత మానవుని మీద రగులుతుంది. కాబట్టి దేవుని ఉగ్రత నుండి మానవుని తప్పించడానికి, దేవుని సంతృప్తిపరచడానికి, శాంతపరచడానికి క్రీస్తు ప్రాయశ్చిత్తం అవసరం.(రోమా 5:9, 1 యోహా 2:2)
- మానవుడు తాను చేసిన పాపానికి సంపాదించుకున్న జీతం మరణం. మరణం దేవునికి మానవునికి మధ్య ఎడబాటు తీసుకువచ్చింది. కాబట్టి పాపాన్ని నివృత్తి చేయడానికి, దేవునితో మానవునికి తిరిగి మరల సంధి సమకూర్చడానికి, పాపిని నిత్యనాశనం నుండి రక్షించడానికి మధ్యవర్తిగా క్రీస్తు బలియాగం అనివార్యం.(ఎఫె 2:15)
- యేసుక్రీస్తు సిలువ మరణం గూర్చి పాతనిబంధనలో ప్రవక్తల ద్వారా చెప్పబడిన ప్రవచనాలు నెరవేరడానికి ఆయన మరణం అగత్యం. యేసుక్రీస్తు నిజమైన మెస్సీయ అయితే ఆయన గూర్చి చెప్పబడిన ప్రవచనాలు కూడా నిజమైతే ఆయన తప్పక మరణించాలి. (లూకా 24:25-27)



- ధర్మశాస్త్రము ప్రకారం ప్రతి యేడాది అర్పించే వివిధమైన ఎడ్లయొక్కయు, మేకలయొక్కయు బలుల రక్తం సంపూర్ణంగా పాపాలను పరిహారించడం అసాధ్యం (హెబ్రీ 10:1,4). కాబట్టి సంపూర్ణమైన పాపక్షమాపణ మానవునికి అనుగ్రహించడానికి క్రీస్తు సిలువలో తన శ్రేష్ఠమైన రక్తాన్ని కార్చవలసివచ్చింది.

## క్రీస్తు సిలువ మరణం - అంతరార్థం

- **ప్రత్యామ్నాయమైనది**

యేసుక్రీస్తు సిలువలో మనకు ప్రత్యామ్నాయంగా లేదా బదులుగా మరణించాడు. క్రీస్తు ప్రత్యామ్నాయా బలిని ఉద్ఘాటిస్తూ, యాంటి (anti), హూపర్ (huper) అనే గ్రీకు విభక్తులు వాడారు వాటికి అర్థం బదులుగా, ప్రతిగా, స్థానంలో. నేరస్థులుగా మనం నిలబడవలసిన స్థానంలో ఆయన నిలబడ్డాడు. మన పాపానికి రావాల్సిన పాపశిక్షను అంత తప్పించి పాపమెరుగని ఆయన తన శరీరమందు దాని భరించాడు. మన పాపాలనుబట్టి ఆయన నలుగగొట్టబడడు, మన దోషములు అన్ని క్రీస్తు మీద అపాదించపడ్డాయి. క్రీస్తు మనందరి తరుపున సిలువలో ప్రాతినిధ్యం వహించాడు (యెష 53:4-6, 2 కొరి 5:20, 1పేతు 2:24, హెబ్రీ 9:28).

- **ప్రాయశ్చిత్తార్థమైనది**

యేసుక్రీస్తు సిలువ బలియాగం ప్రాయశ్చిత్తార్థ

మైనది. మానవుడు తాను చేసిన పాపానికి దేవుని నుండి ఉగ్రతను భరిస్తున్నాడు. దేవుని ఉగ్రత నుండి మానవుల్ని తప్పించడానికి, క్రీస్తు పస్కా గొర్రెపిల్లగా ప్రత్యక్షమయ్యాడు. ఆయన సిలువలో మన స్థానంలో వధింపబడి, రక్తం కార్చి ప్రాయశ్చిత్తం చేసాడు. సిలువలో తండ్రియైన దేవుడు మనం అనుభవించిన వలసిన ఉగ్రత నిమిత్తం తన సొంతకుమారుని చేతిని విడచిపెట్టడు. మన ఉగ్రతనంత క్రీస్తు సిలువలో భరించి, దేవుని న్యాయబద్ధమైన కోపాన్ని శాంతిపరిచాడు, సంతృప్తిపరిచాడు (రోమా 3:25, 1యోహా 2:2, 4:10).

- **విమోచనార్థమైనది**

పాపం చేసి పాపానికి దాసునిగా ఉన్న మానవున్ని పాపపు అధికారం, శిక్ష అలాగే అపరాధభావన నుండి, విడిపించడానికి క్రీస్తు సిలువ మరణం విమోచనార్థమైనది. గ్రీకులో విమోచనకు వాడబడిన పదం అగోరజో (agorazo) దీనికి అర్థం మార్కెట్లో ఏదైనా ఒక వస్తువును వెల చెల్లించి కొనడం. పాపానికి బానిసలుగా అమ్ముడుపోయిన మనల్ని విమోచించడానికి క్రీస్తు తన అమూల్యమైన, నిర్దోషమైన, నిష్కలంకమైన రక్తాన్ని క్రయధనంగా, సిలువలో 'సమాప్తమైనది' అని బిగ్గరగా పలికి దేవునికి చెల్లించాడు. విమోచన కార్యాన్ని సంపూర్తి చేసాడు.(మత్త 20:28, 1 పేతు 1:18, 1తిమో 2:6, ప్రక 5:9)

- **సమాధానర్థమైనది**

పాపం దేవునికి మానవునికి మధ్య వైరం కలుగజేసింది. అయితే, క్రీస్తు మాంసయుక్తమైన తన శరీరమందు అనుభవించిన మరణం ద్వారా ఇప్పుడు మానవునికి దేవునితో సమాధానస్థితి అనుగ్రహించబడింది. యేసుక్రీస్తు సిలువలో ఇరుపక్షాల నిలబడి, దేవునికి మనకి మధ్య సంధి సమకూర్చిపెట్టడు. దేవునికి మరింత సమీపస్థులుగా చేసి మధ్యగోడను పడగొట్టడు. (రోమా 5:10, 2 కొరి 5:18-19, ఎఫె 2:16, కొల 1:20)

- **విధేయతతో కూడినది**

క్రీస్తు సిలువ మరణం సంపూర్ణమైన విధేయతతో కూడినది. మానవుడు దేవునికి వ్యతిరేకంగా పాపం చేసి అవిధేయుడు అయ్యాడు అందుకుగాను దేవుడు ఆశించే నీతిని మానవుడు నెరవర్చలేకపోతున్నాడు. కాబట్టి క్రీస్తు తాను జీవించిన కాలమంతా దేవునికి సంపూర్ణమైన విధేయత చూపించి ఆయన మన కోసం నీతిని సంపాదించాడు. క్రీస్తు సిలువ మరణం ద్వారా కేవలం మన పాపాలకు క్షమాపణ ఒక్కటే లభిస్తే సరిపోదు. మనల్ని దేవుడు అంగీకరించడానికి, తనతో సంబంధం పెట్టుకోడానికి మన దగ్గర సరైన నీతి ఉండాలి. అందుకు దేవుని నీతి మనమగునట్లు పాపమెరుగని క్రీస్తు మనకొరకు సంపాదించిన నీతి మనకు అపాదించపడింది. ఒక మానవుని అవిధేయత వలన అందరూ ఎలా పాపులయ్యారో అలాగే క్రీస్తు సిలువ మరణం పొందునంతగా చూపించిన విధేయత అనేకులు నీతిమంతులుగా తీర్చబడడానికి దోహదపడింది. (రోమా 5:19, ఫిలి 2:8)

- **స్వేచ్ఛాయుతమైనది**

యేసుక్రీస్తు సిలువలో తన ప్రాణాన్ని స్వేచ్ఛా యుతంగా అర్పించాడు. ఆయనను ఎవరు బలవంతం చేయకుండా, తనకు తానుగా సిలువలో ఆయన మరణాన్ని కౌగలించుకున్నాడు. ఎవరు ఆయన ప్రాణాన్ని తీసుకోలేరు, దాని పెట్టడానికి ఆయనకు అధికారం ఉంది దాని తీసుకొడానికి ఆయనకు అధికారం ఉంది అందుకే క్రీస్తు సిలువలో తనంతట తానే తండ్రీ, నీ చేతికి



నా ఆత్మను అప్పగిస్తున్నాను అని బిగ్గరగా కేకవేసి మరణించాడు.(యోహా 10:17-18)

- **ఒక్కసారే అర్పించబడినది**

యేసుక్రీస్తు సిలువ మరణం అన్నికాల్లాలో అందరి పాపపరిహారం నిమిత్తం ఒక్కసారిగా అర్పించబడింది. పాత నిబంధన లేవి వ్యవస్థ ప్రకారం ప్రజల పాపాలనిమిత్తం ఇక రోజువారీ అర్పింపవలసిన బలులు అవసరం లేకుండా క్రీస్తు సిలువలో తన్ను తాను సంపూర్ణమైన బలిగా ఒక్కసారే అర్పించుకొని తన పనిని సమాప్తం

> "పునరుత్థానం, క్రీస్తు సిలువ మరణాన్ని లేదా ప్రాయశ్చిత్తాన్ని దేవుడు అంగీకరించాడని వాస్తవికంగా రుజువు చేస్తుంది.

చేసాడు. ఇది ఎప్పటికి నిలిచియుండే శ్రేష్టమైన బలి.(హెబ్రీ 7:28, 9:12,28, 10:12)

- **ధర్మశాస్త్రని ముగించింది**

యేసుక్రీస్తు సిలువ మరణం ధర్మశాస్త్రని సంపూర్తి చేసింది. ధర్మశాస్త్ర సంబంధమైన క్రియల మూలంగా ఎవరు దేవుని దృష్టికి నీతిమంతులుగా తీర్చబడలేరు. ధర్మశాస్త్రము ద్వారా పాపం ఎటువంటిదో తెలుస్తుంది కానీ, పాపం నుండి అది రక్షించలేకపోయింది(రోమా 3:20). మానవుడు ధర్మశాస్త్రని సంపూర్ణంగా నెరవేర్చలేక నేరస్థుడు అయ్యాడు. అయితే క్రీస్తు వ్రాతరూపకమైన ఆజ్ఞల పత్రాన్ని ఆయన సిలువకు కొట్టి దాని చేతి వ్రాతనంత తుడిచిపెట్టాడు. ఆయన దానిని సంపూర్ణంగా నెరవేర్చాడు (కొల 2:14).

- **అపవాదికి తీర్పు తీర్చింది**

యేసుక్రీస్తు సిలువ మరణం అపవాది యొక్క మరణబలాన్ని నిర్వీర్యం చేసింది. క్రీస్తు వాడి శక్తులను సిలువలో తిప్పికొట్టాడు. క్రీస్తు మరణపు ముల్లు విరచి వాడిని నిరాయుధుడుగా చేసాడు. ఇక మరణం మరణించింది. మరణంపై క్రీస్తు సిలువలో విజయ భేరి మ్రోగించాడు (కొల 2:15).

### క్రీస్తు సిలువ మరణం - పునరుత్థానం

యేసుక్రీస్తు జీవితం ఆయన సిలువ మరణంతోనే ముగించబడలేదు ఆయనను సమాధి చేసిన తరువాత మూడవ రోజు పునరుత్థానుడై తిరిగి లేచాడు. క్రీస్తు సిలువ మరణానికి, పునరుత్థానానికి చాలా అవినాభావ సంబంధం ఉంది. పునరుత్థానం, క్రీస్తు సిలువ మరణాన్ని లేదా ప్రాయశ్చిత్తాన్ని దేవుడు అంగీకరించాడని వాస్తవికంగా రుజువు చేస్తుంది.

క్రీస్తు లేపబడనియెడల, మీరింకను మీ పాపములలోనే యున్నారు (1 కొరి 15:17). క్రీస్తు మృతుల్లో నుండి తిరిగి లేపబడి ఉండకపోతే ఎవరికీ పాపక్షమాపణ కలిగేది కాదు, ఎవరూ నీతిమంతులుగా తీర్చబడేవారు కాదు. అందరూ నిత్యనాశనానికి గురికావాల్సి వచ్చేది. ఆయన సిలువ మరణం కేవలం అసంపూర్ణంగానే మిగిలేది. కానీ, క్రీస్తు మృతుల్లో నుండి దేవుని చేత తిరిగి లేపబడ్డాడు. దీనినిబట్టి క్రీస్తు సిలువ మరణం దేవుని దృష్టికి అంగీకారమైనది అని, ఆయన ప్రాయశ్చిత్తం దేవుని ఉగ్రతను సంతృప్తిపరచింది అని, ఆయన పాపశిక్షను సంపూర్తిగా చెల్లించాడని తెలుస్తుంది. కాబట్టి క్రీస్తునందు మన విశ్వాసం వ్యర్థం కాదని, మన పాపాలు క్షమించబడాని, ఆయన మనల్ని నీతిమంతులుగా తీర్చడాని క్రీస్తు పునరుత్థానం నిరూపిస్తుంది (రోమా 4:25).

### క్రీస్తు సిలువ మరణం - అన్వయం

- ఇప్పుడు క్రీస్తుయేసునందు ఉన్న మనకి ఏ శిక్షవిధి లేదనే రక్షణ నిశ్చయతతో మనం జీవించాలి.
- సిలువను కాదు మనం ఆరాధించవలసింది మనకోసం సిలువవేయబడిన క్రీస్తుని మనం వ్యక్తిగతంగా ఆరాధించాలి.
- క్రీస్తు సిలువ బలం మీద ఆధారబడి మనం పాపాన్ని జయించాలి.
- ప్రేమకు ప్రామాణికం క్రీస్తు సిలువ మరణం. ఆయన సిలువలో ఎటువంటి తారతమ్యాలు చూడకుండా, నిష్పక్షపాతంగా, ప్రేమించాడు. కాబట్టి, మనం కూడా ఇటువంటి ప్రేమతోనే మన తోటివారిని ప్రేమించాలి(ఎఫె 5:3, 1యోహా 3:16)
- సిలువవేయబడిన క్రీస్తును నశించిపోతున్న మన తోటివారికి మనం ప్రకటించాలి. (2 కొరి 5:18-19)
- క్రీస్తు తనముందు ఉంచబడిన ఆనందముకొరకై అవమానమును నిర్లక్ష్యపెట్టడు, సిలువను సహించాడు.(హెబ్రీ 12:2) కాబట్టి శ్రమ మనల్ని పలకరించిన్నప్పుడు కృంగిపోకుండా, వాటిని ఓపికతో సహించి, క్రీస్తు ఉంచి వెళ్లిన సిలువ మాదిరిని మనం అనుకరించాలి.

**ఆర్. కరుణ్ కుమార్,** తుని



# పరలోక రాజ్యం

– జి.జెర్మియా ప్రసాద్

**ప**రలోక రాజ్యం లేక దేవుని రాజ్యం యేసు బోధనలలోని ప్రాథమిక అంశం. మత్తయి యూదులను ఉద్దేశించి 'పరలోక రాజ్యం' అని సంబోధిస్తే లూకా, మార్కు 'దేవుని రాజ్యం' అని వారికి అర్థమయ్యే భాషలో వ్రాసారు. మత్తయి, 'పరలోక రాజ్యం' అని రాయడంలో ఉద్దేశం దేవుని పేరును నేరుగా ఉపయోగించడంలో అప్పుడు వచ్చే రాజకీయ సమస్యలను (రోమా ప్రభుత్వ అధికారుల నుండి) నివారించడం (మత్తయి 5:3, లూకా 6:20). కానీ రెండు పదాల అర్థం ఒకటే.

బాప్తిస్మమిచ్చు యోహాను పరలోక రాజ్యం సమీపించి యున్నది, మారుమనస్సు పొందుడి (మార్కు 3:2) అని ప్రకటిస్తే, యేసు దాన్ని సమర్థిస్తూ అదే సందేశాన్ని ప్రకటించాడు (మత్తయి 4:17).

యూదుల అవగాహనలో దేవుని రాజ్యం అంటే చరిత్రలో దేవుని జోక్యంతో యూదులు తమ శత్రువుల చేతినుండి విడిపించబడి, స్వేచ్ఛను, సంతోషాన్ని అనుభవిస్తూ, వారి నిరీక్షణకు ఫలాన్ని పొందడం. ఇది మెస్సీయ రావడం ద్వారా వారికి జరుగుతుంది.

యేసుక్రీస్తు సమయానికి యూదుల భవిష్యత్ నిరీక్షణ వేరు వేరు రూపాలు సంతరించుకుంది. దానిలో ప్రాముఖ్యమైనది 'రెండవ రాకడ'. దావీదు సింహాసనముకు 'వారసుడు ఉంటూ మంచి పరిపాలన తీసుకొస్తాడు' అనే భావన రెండవది.

అయితే యోహాను, యేసు ప్రకటించిన దేవుని రాజ్యం చరిత్రలో ఎంతో ప్రాముఖ్యమైన, చరిత్రను మలుపు తిప్పే గొప్ప పునరుద్ధరణ. అదే విశ్వవ్యాప్త ప్రాముఖ్యతను కలుగజేసే గొప్ప మేలుకొలుపు.

యోహాను ప్రకటనలో దేవుని రాజ్యం, దేవుడు రాజుగా తీర్చడానికి వస్తున్నాడు కాబట్టి మారుమనస్సు పొందమనే హెచ్చరిక కనిపిస్తుంది. రాబోయే ఉగ్రత నుండి తప్పించబడాలంటే మారుమనస్సు పొందాలి అనే సందేశం వినిపిస్తుంది. ఏ ఆధిక్యత కూడా తీర్పును తప్పించలేదు అనే హెచ్చరిక ఇవ్వబడుతుంది. వారు అబ్రహాం సంతానమని చెప్పుకుంటున్నప్పటికీ ఆ ఆధిక్యత తీర్పు నుంచి తప్పించి లేదని తెలియజేస్తుంది. బాప్తిస్మమిచ్చు యోహాను 'తన వెనుక వచ్చువాడు తనకంటే శక్తిమంతుడు అని, ఆయన పవిత్ర పరుస్తాడు, తీర్పు తీరుస్తాడు, ఆయనే రాజు' అనే విషయాన్ని తెలియజేస్తాడు.

యేసుక్రీస్తు రాజుగా గాడిద పిల్లను ఎక్కి యెరూషలేమును సందర్శించడం కూడా 'ప్రవచనం నెరవేర్పు' అని సువార్త కారుడు మనకు తెలియజేస్తాడు.

పాతనిబంధనలో దానియేలు 7:13–14 రాబోయే 'దేవుని శాశ్వత రాజ్యం' గూర్చి తెలియజేస్తుంది. అదే దానియేలు గ్రంథంలో దర్యావేషు, దానియేలు సింహాల బోనులో నుండి విడిపించబడిన తర్వాత ఆయన రాజ్యం నాశనం కానేరదు, ఆయన ఆధిపత్యం తుద మట్టుకు ఉంటుందని ప్రవచించాడు.

'దేవుని రాజ్యం' అనగా దేవుడు రాజు, న్యాయాధిపతి, సార్వభౌముడు అనే విషయాన్ని తెలియజేస్తుంది. దేవుని రాజ్యపు అంశాలు నాలుగు రకాలుగా మనకు బైబిల్లో కనబడతాయి. అవి ఎ) దైవ కేంద్రితం బి) శక్తి కీలకం సి) మెస్సయానిక్ డి) రక్షణతో ముడిపడినవి.

### ప్రస్తుతం దేవుని రాజ్యం

దేవుని రాజ్యం సమీపించి యున్నదని యేసు చెప్పాడు (మార్కు). దేవుని రాజ్యం మీ మధ్యనే ఉన్నది అని యేసు అనడం (లూకా 17:21) దేవుని ఆత్మ వలన నేను దయ్యములను వెళ్ళగొట్టుచున్న యెడల దేవుని రాజ్యం మీ మధ్యకు వచ్చి ఉన్నదని యేసు చెప్పడం (లూకా 12:26), పిలాతు యేసుని 'యూదుల రాజువేనా' అని అడిగితే, 'నేను యూదుల రాజునే', నా రాజ్యం ఇహలోక సంబంధమైనది కాదు అని చెప్పడం (యోహాను 18:33,36,37) ఆయన ప్రస్తుత రాజ్యాన్ని తెలియజేస్తుంది. ఈ రాజ్యం ఆత్మీయ రాజ్యం. మానవుని హృదయాలలో దేవుని పరిపాలన యేసు మాట్లాడే ఈ రాజ్యం భౌతిక, రాజకీయ బలం చేత స్థాపించబడదు. ఈ రాజ్యం చెరలో ఉన్న వారికి 'విడుదల, బీదలకు సువార్త, గుడ్డివారికి చూపు, నలిగిన వారికి విడుదల, సాతాను అధికారం నుండి విడుదల, విమోచన' మొదలైన అంశాలను కలిగి ఉంటుంది (లూకా 4:16).

### రాబోయే దేవుని రాజ్యం

మత్తయి 24–25 అధ్యాయాలు, మార్కు 13వ అధ్యాయం, లూకా 21వ అధ్యాయం రాబోయే దేవుని రాజ్యాన్ని గురించి మాట్లాడతాయి. లోకం పుట్టినది మొదలుకొని మన కొరకు సిద్ధపరచిన దేవుని రాజ్యాన్ని స్వతంత్రించుకొండని దేవుడు విశ్వాసులతో చెప్పడం మనం చూస్తాం. ఇది యేసు రెండవ రాకడ ముగింపుకు సంబంధించిన విషయాల రాజ్య సువార్త (మత్తయి 24:14). 'నీ రాజ్యం వచ్చును గాక' అని ప్రభువు నేర్పిన ప్రార్థన, యేసు నీ రాజ్యంతో వచ్చినప్పుడు నన్ను జ్ఞాపకం చేసుకొనుమని చేసిన ప్రార్థన, ఆయన మేఘారూఢుడైన తన దూతలతో తిరిగి వచ్చే రెండవ రాకడను తెలియజేస్తుంది.

### దేవుని రాజ్యమును గూర్చి యేసు చెప్పిన ఉపమానాలు

దేవుని రాజ్యాన్ని యేసు విందుతోనూ (మత్తయి 22), పెండ్లి కుమారుని ఎదుర్కొనే పదిమంది కన్యకలతోను (మత్తయి 25), ఆస్తిని దాసులకు అప్పగించిన యజమానితోను (మత్తయి 24:15),

అమూల్యమైన ముత్యంతోను (మత్తయి 13:43), పొలములో దాచబడిన ధనముతోను (మత్తయి 13:44), మంచి చేపలతోను (మత్తయి 13:44), పుల్లని పిండితోను (మత్తయి 13:33), ఆవ చెట్టుతోను (మత్తయి 13:31) పోల్చబడింది. ఒక్కొక్క ఉపమానం పరలోక రాజ్యం యొక్క వివిధ అంశాలను తెలియజేస్తుంది. ఈ ఉపమానాలు వరుసగా అర్హత,సిద్ధపాటు, నమ్మకత్వం, ప్రాశస్త్యం, వర్గీకరణ, వ్యాప్తి మొదలైన అంశాలను తెలియజేస్తాయి.

## సిలువ-పరలోక రాజ్యం

యేసుక్రీస్తు మరణం మనకు పాపక్షమాపణ, నూతన జన్మ అనుభవమునకు కారణం. ఈ మరణం ద్వారా దేవుని అదృశ్యమైన, ప్రస్తుత దేవుని రాజ్యంలో మనం సభ్యులుగా చేరుతాం. పరిశుద్ధాత్మ మనకు నూతన జన్మ అనుభవమివ్వడం ద్వారా మనం రక్షించబడతాం (తీతు 3:5) అని వాక్యం మనకు చెబుతుంది. మనం దేవుని రాజ్యంలో ఉంటూ సాతాను రాజ్యానికి భిన్నంగా లేక వ్యతిరేకంగా పోరాటంలో ఉన్నామన్న విషయం గుర్తుంచుకోవాలి. 'దేవుని రాజ్యం' అంటే క్రీస్తులో దేవుని పూర్తి విమోచన కార్యంగా మనం గుర్తెరగాలి. ఈ విమోచన కార్యం విశ్వవ్యాప్తమైనది.

> **యేసుక్రీస్తు సిలువ కార్యం, మానవుల పాపం క్షమించ బడటానికి, తద్వారా వారు నూతన జన్మ అనుభవం పొంది పరలోక రాజ్యం (దేవుని రాజ్యం)లో ప్రవేశించడానికి అర్హత కల్పిస్తుంది.**

సంఘం, విమోచన వలన నూతనపరచబడిన జనాంగం, సంఘం, దేవుని రాజ్యం ఒకటి కావు గాని రెండిటికీ కేంద్రం యేసే. సంఘాన్ని, దేవుని రాజ్యాన్ని ఒకే కేంద్రం గల రెండు వృత్తాలుగా భావించవచ్చు. దీనిలో సంఘం చిన్న వృత్తంగా, దేవుని రాజ్యం పెద్ద వృత్తంగా భావించవచ్చు. సంఘం దేవుని రాజ్యసువార్త విని మారుమనస్సు, పాప క్షమాపణ పొంది, పరిశుద్ధాత్మకు ఆలయమై ఆయన పరిపాలన క్రింద ఉన్న జనాంగంగా మనం చూడవచ్చు.



ఒకడు కొత్తగా జన్మించితే గానీ దేవుని రాజ్యంలో ప్రవేశించ లేడు అని యేసు నికోదేముతో చెప్పిన మాట పరలోక రాజ్యంలో లేక దేవుని రాజ్యంలో ప్రవేశించ డానికి ఒక అర్హతగా ఉంది. ఆత్మ విషయంలో దీనులైన వారు ధన్యులు, పరలోక రాజ్యం వారిది. చిన్న బిడ్డ వలె దేవుని రాజ్యము ను అంగీకరించని వారు అందులో ఎంత మాత్రము ప్రవేశించ లేరు (మార్కు10:15) అని చెప్పిన విషయాలు, దేవుని రాజ్యంలో ప్రవేశించడానికి గల అర్హతలను తెలియజేస్తున్నాయి.

విశ్వాసులంగా మనం ఆయన రాజ్య సువార్త ప్రకటిస్తూ ఆయన రాజ్యాన్ని మనం నిర్మించాలి. యేసును వెంబడించడానికి ఇష్టపడిన ముగ్గురిలో ఒకరిని యేసు మృతులు, తమ మృతులను పాతి పెట్టు కొననిమ్ము. నీవు వెళ్లి దేవుని రాజ్యమును ప్రకటించమని చెప్పాడు. బాధ్యతల పేరుతో ఆయన రాజ్యసువార్తను ప్రకటించడం, మనం నిర్లక్ష్యం చేస్తున్నామేమో అని మనం ఆత్మ విమర్శ చేసుకోవాలి.

దేవుని వాక్యాన్ని నమ్మే విశ్వాసులంగా మనం దేవుని రాజ్యపు విలువలైన నీతి, సమాధానం, పరిశు ద్ధాత్మ యందలి ఆనందం (రోమా 14:17), శక్తి (1 కొరింథీ 4:20) కలిగి దేవుని రాజ్యసువార్త ప్రకటిద్దాం. దేవుడు మనలను ఆయన కొరకు ఒక రాజ్యంగా చేశాడు కాబట్టి ఆయన పరిపాలన క్రింద ఉంటూ ఆయనను ఆరాధిద్దాం (ప్రకటన 1:6, 5:0).

## References

1. New Testament Theology - Donald Guthrie
2. New Bible Dictionary - IVP

**జి.జెర్మియా ప్రసాద్,** ఏపీ ఇజియఫ్ స్టాఫ్, తుని




# రెప్పపాటులో

**– సుజాత రమేష్**

క్రీస్తు పునరుత్థానం క్రైస్తవ లోకానికి పునాది. క్రైస్తవ్యాన్ని ఎలాగైనా తుడిచిపెట్టాలని ప్రయత్నించే వారికి ధీటైన సవాలు. ఏ భవిష్యత్ జ్ఞానులకు అందని మరో సవాలు – రెప్పపాటులో ప్రారంభం కానున్న క్రీస్తుతో మన నిత్యత్వం.

ఉక్రెయిన్ పై రష్యా బాంబులు చేసిన విధ్వంసం కానీ, మనం రోజు వార్తలలో వినే ప్రమాదాలు కానీ అన్నీ రెప్పపాటులో జరిగే విపత్కరమైనవైతే, భవిష్యత్తులో రెప్పపాటులో జరిగే అద్భుతాలను గమనిద్దాం.

**1. రెప్పపాటులో మనం మార్పు చెందుతాం (1 కొరింథీ 15:50-52)**

ఒక విశ్వాసిలో రెప్పపాటులో జరిగే మొదటి మార్పు రక్షణ కార్యం. సువార్త విని, పాపాలను ఒప్పుకుని, క్రీస్తు నందు విశ్వాముంచిన వెంటనే ఆ మనిషిలో వెంటనే ప్రారంభమయ్యే మార్పు. అయితే, చివరి మార్పు, సంఘం ఎత్తబడే సమయంలో జరగబోతుంది. 1 కొరింథీ 15:50–52 ప్రకారం రక్త మాంసముల దేహం పరలోకానికి పనికిరాదు. మానవ దేహం అంతరిక్షంలో ప్రవేశించడానికి స్పేస్ సూట్ వేసుకున్నట్లు, దేవుడే మానవులకు ఇచ్చే ఒక స్పెషల్ డ్రస్స్ – ఆత్మీయ దేహం. క్రీస్తునందు చనిపోయిన మన ప్రియుల క్షయమైపోయిన దేహములైనా, ఆయన వచ్చే నాటికి ఇంకా జీవిస్తూ ఉన్న విశ్వాసుల మర్త్యమైన దేహములైనా, తన పునరుత్థాన శక్తిని వినియోగించి మార్పుచేసేది ఆయన మాత్రమే.

ఈ రెండు మార్పులు రెప్పపాటులో జరిగినా ఈ రెండింటి మధ్య జీవితంలో, క్రీస్తు స్వారూప్యంలోనికి మార్చబడుట దినదినం జరగవలసిన కార్యం. క్రీస్తు పోలిక (రోమా 8:29), తగ్గింపు (ఫిలిప్పీ 2:5-7) మన జీవితాలలో ప్రతిబింబించాలి.

**2. బూర శబ్దం వినబడుతుంది మరణం మరణిస్తుంది (1 కొరింథీ 15:52-56)**

మరణం చాలా బలమైనది. ఎక్కడో ఉక్రెయిన్‌లో అభం శుభం తెలియని చిన్నారుల మరణ వార్త, ఇండియాలో వారికి కన్నీరు తెప్పించగలదు. ఎప్పుడో మరణించిన మన సన్నిహితుల మరణ జ్ఞాపకాలు ఇప్పటికీ గుండె లోతుల్లో నుంచి దు:ఖాన్ని తెప్పించ గలదు. విశ్వాసులకు అది ఎడబాటు కలిగించే బాధ మాత్రమే. నిరీక్షణ లేని వ్యాకులం కాదు.

అన్యజనులు ఈ నిరీక్షణ లేక తమ స్వంతవారి మరణంతో పిచ్చాసుపత్రి పాలయ్యారు, ఆత్మ హత్యలు చేసుకున్నారు. కానీ విశ్వాసులకున్న గొప్ప ధైర్యం – మరణం మనలను పరలోకానికి చేర్చే ఒక గుమ్మం. పై లోకానికి ఎక్కించే ఒక ఎత్తైన నిచ్చెన.

పునరుత్థానాన్ని నమ్మే విశ్వాసీ, దేవుని కోసం చావడానికి సిద్ధంగా ఉన్నావా లేక చావంటే ఇంకా భయపడుతున్నావా?

బూర శబ్దం వినబడగానే, మనకోసం మేఘాలలో వచ్చిన యేసును ఎదుర్కోవటానికి కొనిపోబడతాం (1 థెస్స 4:17). ఎప్పటికీ ఆయనతో ఉండడానికి.

దూతలను పంపి మనలను తోడుకొని రమ్మని చెప్పకుండా, యేసు తానే స్వయానా మనకోసం పరలోకం నుండి దిగి రావడం, యే యోగ్యత లేని మనకు ఎంత విలువనిచ్చాడో తెలుస్తుంది. అది అర్థమైన నాడు, హృదయపూర్వక కృతజ్ఞతతో ఆయనను ఆరాధిస్తూ, మన జీవితాలను ఆయన పాదాల చెంత సమర్పించకుండా ఉండగలమా?

**3. మన ప్రయాసకు ప్రతిఫలం పొందే సమయం (1 కొరింథీ 15:58)**

క్షయమైపోయే, మర్త్యమైన ఈ శరీరం కోసం మాత్రమే ప్రయాసపడే జీవితం వ్యర్థం (ప్రసంగి). మన ప్రార్థన విన్నపాలు, కోరికలు, ఏడుపులు అన్నీ ఈ భూమి మీద మన జీవితకాల పరిమితిలోని సుఖ సంతోషాల కొరకే అయితే మనం "ఈ భూ సంబంధమైన వారమేనని గుర్తించాలి" (ఫిలిప్పీ 3:19). మనలను రక్షించి, కంటికి రెప్పలా కాపాడుతూ ఉండే ప్రభువు నుండి ఇంకా నాకేమీ దొరుకుతుందనే భావన నుండి, ఈ రోజు నన్ను బ్రతికించిన ఆ దేవ దేవునికి నేనేమీ చేయగలను? దేవా, నీ కోసం నన్నేమి చేయమంటావు, అనే ప్రార్థన నేర్చుకుందాం.

మనతో ఆ నిత్యత్వంలో ఉండడానికి అర్హత లేక నరకంలో నశించబోయే లక్షలాది విద్యార్థుల కొరకు ప్రార్థిద్దాం, స్థిర విశ్వాసంతో సువార్త పరిచర్య చేద్దాం.


Bibliography

1. Precept Austin.org
2. South Asia Bible Commentary
3. Bible commentary by Warren Wiersebe
4. Inductive Study Bible, Life Application Bible
5. Sermons and Articles of Spurgeon, John G Paton, JC Ryle .....


---


**సుజాత రమేష్,** రిటైర్డ్ టీచర్, కోదాడ ఇజియఫ్


♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦

## వార్తలు

- మయామి ఓపెన్ డబ్ల్యూటీఏ-1000 టోర్నీలో పోలాండ్ టెన్నిస్ స్టార్ ఇగా స్వియాటెక్ విజేతగా నిలిచింది. ఏప్రిల్ 2న అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రంలోని మయామి గార్డెన్స్ నగరంలో జరిగిన ఫైనల్లో స్వియాటెక్ 6-4, 6-0తో మాజీ నంబర్‌వన్ నయోమి ఒసాకా (జపాన్)పై నెగ్గి విజేతగా నిలిచింది.

- సనత్‌నగర్(హైదరాబాద్)లోని ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఈఎస్ఐసీ) మెడికల్ కాలేజ్ ఒప్పంద ప్రాతిపదికన ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

**మొత్తం పోస్టుల సంఖ్య:** 311
**పోస్టుల వివరాలు:** ఫ్యాకల్టీ పోస్టులు-77, సూపర్ స్పెషలిస్టులు-11, జూనియర్ కన్సల్టెంట్‌లు-20, స్పెషాలిటీ స్పెషలిస్టులు-05, సీనియర్ రెసిడెంట్‌లు-05, రీసెర్చ్ సైంటిస్టులు-02, కన్సల్టెంట్‌లు-06, సీనియర్ రెసిడెంట్‌లు-97, సీనియర్ రెసిడెంట్‌లు(బ్రాడ్ స్పెషాలిటీ)-28, జూనియర్ రెసిడెంట్లు-23, జూనియర్ రెసిడెంట్లు(బ్రాడ్ స్పెషాలిటీ)-37.
**అర్హత:** పోస్టుల్ని అనుసరించి ఎంబీబీఎస్, ఎమ్మెస్సీ, సంబంధిత స్పెషలైజేషన్లలో మెడికల్ పీజీ డిగ్రీ/పీజీ డిప్లొమా(ఎండీ/ఎంఎస్/పీహెచ్‌డీ) ఉత్తీర్ణులవ్వాలి. సంబంధిత పనిలో అనుభవం ఉండాలి.
**జీతం:** పోస్టుల్ని అనుసరించి నెలకు రూ.60,000 నుంచి రూ.2,80,254 చెల్లిస్తారు.
**ఎంపిక విధానం:** మొత్తం అగ్రిగేట్ స్కోర్, టీచింగ్ అనుభవం, నీట్ స్కోర్(2021) ఆధారంగా ఎంపికచేస్తారు.
**ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 17.04.2022
**వెబ్‌సైట్:** https://www.esic.nic.in/




# It's all for God's glory

- Tarun George

"Lord, he whom you love is ill". Isn't this a prayer that we often pray to God for our near and dear ones? Jesus' friend Lazarus was holding on to his life when the message came from Lazarus' sisters Mary and Martha. They called out in faith expecting Jesus to intervene. And then Jesus did the unexpected — NOTHING!

Isn't this something that we face sometimes? Jesus stayed on for two more days where he was and did absolutely nothing while Lazarus died. Don't you detest when God doesn't do what you think He should? I am sure most of us at one time in life have run into such a circumstance and thought, "How could God have allowed that to happen?" This must have been what Mary and Martha were thinking when Jesus finally arrived four days after Lazarus' death. "Could not he who opened the eyes of the blind man also have kept this man from dying?" (John 11:37). This was the response of some of the onlookers there. However, Martha still had some faith left. She believed that if Jesus did ask anything from God, He would receive that. This was a response to her belief that Jesus was the Son of God, who was to come into the world. However, she was confused by His lack of action. Then Jesus, the resurrection and the life, stepped up to the tomb and called forth Lazarus from the realm of the dead.

The raising of Lazarus teaches us one important lesson. When God seems to be doing nothing, He may be doing more than you could ever imagine. When Lazarus died, Jesus was just getting started. As a matter of fact, He declared, "This illness does not lead to death. It is for the glory of God, so that the Son of God may be glorified through it" (John 11:4). He used Lazarus' situation to bring the utmost glory to His father. He did not do what everyone was expecting, but He did something even better. There will be times in the future when God doesn't do as we expect to. But be rest assured that, if He doesn't do what we think He should, it is very probable that God has something better in mind. He can and will bring greater glory to himself through us.

**Tarun George**, HCU Zone, Hyderabad



BOWENPALLY



BHONGIR



RANGA REDDY DIST



MIRYALAGUDA



BHEL



NAKAREKAL



SAIDABAD

# HER DAY CELEBRATIONS



GADWAL



NIZAMABAD



VANASTHALIPURAM



BHEERAMGUDA



NIT KHAZIPET



SANATH NAGAR



MEDAK DIST



MEHADIPATNAM



WARANGAL DIST



HUZUR NAGAR

# ప్రార్థనాంశాలు

## ఏప్రిల్ 2022

**ప్రార్థన యందు పట్టుదల కలిగియుండుడి – రోమా 12:12**

### స్టేట్ ఆఫీస్ & స్టడీ సెంటర్

స్టేట్ సెక్రటరీ: సహో.దాసరి రాజేష్, ఆఫీస్ అసిస్టెంట్: సహో.యం. గిద్యోను, అకౌంటెంట్: సహో.వై. ప్రసన్న కుమార్, మేనేజింగ్ ఎడిటర్: సహో.కె. జాన్ భూషణం, ఆఫీస్ అసిస్టెంట్: సహో.యస్‌కె. రహమతుల్లా, కేర్ టేకర్: సహో.సంజీవులు

### సెంట్రల్ తెలంగాణ

రీజినల్ కో–ఆర్డినేటర్: సహో. బి. దేవరాజ్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: హైదరాబాద్ – సహో. సిహెచ్.వి. కృష్ణమాచార్యులు
రంగారెడ్డి – సహో. జి. జోషి
స్టాఫ్:
హైదరాబాద్– సహో.కె.గాబ్రియేల్ & సహోదరి నీతూ మస్సీ
హైదరాబాద్ –సహో.కె.రవికుమార్ & సహోదరి అరుణ కుమారి
రంగారెడ్డి–సహో.ఎ.అప్పారావ్ & సహోదరి సుజానా వెస్లీ
స్టాఫ్ కో–ఆర్డినేటర్: వికారాబాద్ – సహో.బి.రామకృష్ణ

**కూకట్‌పల్లి:** ఈ నెల అంతా దేవుని కాపుదల, భద్రతను బట్టి, ఫిజికల్‌గా విద్యార్థులకు బైబిల్ స్టడీస్ ఆరంభమైనందుకు స్తుతించండి.

ఐబియస్, బిబియస్‌లు క్రమంగా జరుగునట్లు, ఇజియఫ్ ఫిజికల్ ఆరంభమగునట్లు, యంపిసిలు క్రమంగా, అర్థవంతంగా జరుగునట్లు ప్రార్థించండి.

**సనత్‌నగర్:** బ్రదర్స్ మధు, వెంకట్‌రావుల ఆరోగ్యం, ఇయు, ఇజియఫ్ బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగుతున్నందుకు స్తుతించండి.

బ్రదర్ వెంకట్ తల్లి అంజమ్మ గారి స్వస్థత, రక్షణ, సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహాలు, సంతానం కోసం ఎదురుచూస్తున్న కుటుంబాల కొరకు ప్రార్థించండి.

**బిహెచ్ఇఎల్:** ఫ్యామిలీస్ అందరికి దేవుని కాపుదలను బట్టి, ఇయు, ఇజియఫ్ గెట్ టు గెదర్ ఫిబ్రవరి 20న జరిగినందుకు, విద్యార్థినీల బైబిల్ స్టడీస్ తిరిగి ఆరంభమైనందుకు స్తుతించండి.

అందరి ఆత్మీయ ఎదుగుదల, ఐబియస్, బిబియస్‌లు అర్థవంతంగా జరుగునట్లు, పరిచర్యలో గ్రాడ్యుయేట్స్ చొరవ తీసుకునేటట్లు ప్రార్థించండి.

**ఏయూ జోన్:** జరిగిన బిలీవర్స్ రిట్రీట్, డిటి క్యాంప్‌కు 4 గురు విద్యార్థులు హాజరైనందుకు స్తుతించండి.

విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల మరియు పరీక్షలు, ఔట్‌గోయింగ్ విద్యార్థుల భవిష్యత్తు కొరకు ప్రార్థించండి.

**సన్‌సిటి జోన్:** ఫిజికల్‌గా బైబిల్ స్టడీస్ కళామందిర్, నార్సింగ్‌లో ఆరంభమైనందుకు, ఇంతవరకు దేవుని నడిపింపు,భద్రతను బట్టి స్తుతించండి.

సింగిల్ గ్రాడ్యుయేట్స్ – బ్రదర్స్ అఖిల్, శాంతరాజ్, శ్రీకాంత్, ఆనందినిల వివాహాలు, కెనడాకు వెళ్ళుతున్న బ్రదర్ ప్రభాకర్ కుటుంబం, బ్రదర్ సుబ్బారావు భవిష్యత్తు మరియు బ్రెయిన్ స్ట్రోక్‌తో బాధపడుతున్న తండ్రి ఆరోగ్యం కొరకు, ఆర్థిక ప్రణాళికలలో బ్రదర్ రాజా మరియు సిస్టర్ శిరీషలకు దేవుని నడిపింపు, ఉద్యోగ మార్పులో దేవుని సహాయం మరియు కూతురు రక్షిత స్కూల్ అడ్మిషన్ కొరకు, బ్రదర్ శ్రీకాంత్ తల్లిదండ్రుల రక్షణ మరియు తన గవర్నమెంట్ ఉద్యోగ ప్రయత్నం, బ్రదర్ నర్సయ్య – సిస్టర్ ఉమ కుటుంబానికి దేవుడు తగిన సమయంలో బహుమానం అందించునట్లు ప్రార్థించండి.

**గచ్చిబౌలి:** నూతన కాంటాక్ట్స్‌ను బట్టి స్తుతించండి. జరగనున్న క్యాంప్ కొరకు ప్రార్థించండి.

**హయత్‌నగర్:** ఈ కోవిడ్ పరిస్థితుల్లో దేవుని కాపుదల, క్రమంగా ఇజియఫ్ జరుగుతున్నందుకు స్తుతించండి.

బ్రదర్ రంగారావు కుటుంబ ఆరోగ్యం, సిస్టర్ చిన్నారి ఉద్యోగం కొరకు, బ్రదర్ విజయ్ ఇంటి నిర్మాణం, ప్రయాణాల్లో భద్రత, సిస్టర్ సంధ్య ఎం.ఎస్.డబ్ల్యు స్టడీ ప్లాన్ మరియు పిల్లల ఆరోగ్యం, బ్రదర్ గాబ్రియేల్‌కు హైదరాబాద్‌కు ట్రాన్స్‌ఫర్ మరియు ఆత్మీయ ఎదుగుదల, బ్రదర్ జానకిరాం వివాహం మరియు కుటుంబసభ్యుల రక్షణ, బ్రదర్ శ్రీను వివాహం, జాబ్ అపాయింట్‌మెంట్, బ్రదర్ ప్రభాకర్ ఆత్మీయ ఎదుగుదల, బ్రదర్ కోటేశ్వరరావు పిల్లల చదువు, ఆరోగ్యం, సిస్టర్ రత్న గ్రూప్ పరీక్ష కొరకు,

బ్రదర్ బాలాజి ఆత్మీయ ఎదుగుదల మరియు పిల్లల ఆరోగ్యం, బ్రదర్ సైదులు ఆత్మీయ ఎదుగుదల కొరకు ప్రార్థించండి.

**ఐడిపిఎల్:** ఇజియఫ్ ఫిజికల్‌గా ఆరంభమైనందుకు, అందరి కాపుదల మరియు భద్రతను బట్టి స్తుతించండి.

విద్యార్థుల పరీక్షల కొరకు, ఇయు బైబిల్ స్టడీస్ ఫిజికల్‌గా ఆరంభమగునట్లు ప్రార్థించండి.

## సౌత్ తెలంగాణ

రీజినల్ కో–ఆర్డినేటర్: సహో. వెంకన్న
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: నల్గొండ – సహో. జి.సుందరం
మహబూబ్‌నగర్ – సహో. వెంకటస్వామి
స్టాఫ్
కోదాడ – సహో.సి. హెచ్. ప్రభాకర్
మహబూబ్‌నగర్ – సహో. రాజ్ కుమార్
స్టాఫ్ ఆన్ ప్రొబేషన్: నల్గొండ – సహో.సుధాకర్ & సహోదరి కళ్యాణి

**వనపర్తి:** అందరికి మంచి ఆరోగ్యాన్ని బట్టి స్తుతించండి.

ఇంటర్ ఎగ్జామ్స్, గవర్నమెంట్ జాబ్స్‌కు సిద్ధపడుతున్న వారి కొరకు ప్రార్థించండి.

**హుజూర్‌నగర్:** అందరికి దేవుని నడిపింపు మరియు భద్రతను బట్టి, సిస్టర్ హదస్సాకు సుఖప్రసవాన్ని బట్టి, వార్షిక ప్రణాళిక మరియు కంబైన్డ్ గ్యాదరింగ్, ఇబియస్, బిబియస్, యంపిసిలు, ఉపవాస ప్రార్థనలు క్రమంగా జరుగుతున్నందుకు స్తుతించండి.

ఇబియస్, విద్యార్థుల చదువు– ఆరోగ్యం, సింగిల్ గ్రాడ్యుయేట్ సిస్టర్ బ్యూలా ఉద్యోగం, వివాహం కొరకు, తన అమ్మ, సోదరుని ఆరోగ్యం, సిస్టర్ పావని వివాహం, బిబియస్ విద్యార్థుల చదువు, బ్రదర్ సాత్విక్ ఉద్యోగం కొరకు, బ్రదర్స్ గంగారావు, సురేష్, లింగయ్య, నాగేశ్వరరావు, నాగరాజులకు గవర్నమెంట్ ఉద్యోగాల కొరకు, ఇజియఫ్ మెంబర్స్ పిల్లల కాపుదల మరియు వారు దేవుని భయంలో పెరుగునట్లు ప్రార్థించండి.

**మహబూబ్‌నగర్:** ఇంతవరకు జరిగిన పరిచర్య, కొత్తగా ఇక్కడకు వచ్చిన బ్రదర్ అశోక్‌ను బట్టి స్తుతించండి.

ఫెలోషిప్ రిట్రీట్, మిషన్స్ రిట్రీట్, వేలడిక్టరీ ప్రోగ్రాం మంచిగా జరుగునట్లు ప్రార్థించండి.

**భువనగిరి:** ఇంతవరకు దేవుని నడిపింపు, కాపుదల, మంచిగా జరిగిన బ్రదర్ వెస్లీ వివాహాన్ని బట్టి స్తుతించండి.

భువనగిరి, ఆలేర్‌లో బైబిల్ స్టడీస్ పునఃప్రారంభం కొరకు, బిబియస్, ఇబియస్, యంపిసిలు క్రమంగా, అర్థవంతంగా జరుగునట్లు, విద్యార్థుల చదువు, ఆత్మీయ ఎదుగుదల కొరకు, స్థానిక విద్యార్థుల కాంటాక్ట్స్, ఔట్‌గోయింగ్ విద్యార్థుల చదువు మరియు ఆత్మీయ ఎదుగుదల, సింగిల్ గ్రాడ్యుయేట్స్ భవిష్యత్తు మరియు వివాహాలు, గ్రాడ్యుయేట్స్ పరిచర్య, జాబ్స్‌ను బాలెన్స్ చేసుకొనునట్లు, గ్రాడ్యుయేట్స్ ఫ్యామిలీస్ ఆర్థిక అవసరాలు, వారి పిల్లల చదువు, ఆత్మీయ ఎదుగుదల, సిస్టర్స్ కృప మరియు గ్రేస్‌ల ఆరోగ్యం కొరకు ప్రార్థించండి.

## ఈస్ట్ తెలంగాణ

రీజినల్ కో–ఆర్డినేటర్: సహో.వేణు
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్:
ఖమ్మం – సహో.సుధాకర్
వరంగల్ – సహో.టి.నాగరాజ్
స్టాఫ్:
వరంగల్ – సహో.జి.సందీప్ & సహోదరి సుమ సింధూరి
స్టాఫ్ ఆన్ ప్రొబేషన్: ఖమ్మం – సహో.పి.నాగేశ్వరరావు

**ఖమ్మం:** క్రమంగా జరుగుతున్న ఇజియఫ్, ఎస్సి హాస్టల్ బిబియస్‌ను బట్టి స్తుతించండి.

ఎస్టి హాస్టల్‌లో ఇబియస్ క్రమంగా జరుగునట్లు, విద్యార్థినీల పరిచర్య కొరకు ప్రార్థించండి

## నార్త్ తెలంగాణ

రీజినల్ కో–ఆర్డినేటర్: సహో. కె. శ్రీనివాస్ రావ్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్:
ఆదిలాబాద్ – సహో. ఆర్.రమేష్ (జాన్ వెస్లీ)
కరీంనగర్ – సహో.డి.రాము
స్టాఫ్:
కరీంనగర్ – సహో.ఎన్.మోహన్ & సహోదరి స్నేహ లత
స్టాఫ్ ఆన్ ప్రొబేషన్ :ఆదిలాబాద్ – సహో. సి.రఘుపతి
స్టాఫ్ కో–ఆర్డినేటర్ : మంచిర్యాల – సహో. కె.కిరణ్ కుమార్

**జగిత్యాల:** ఇంతవరకు దేవుని నడిపింపు, మంచి ఆరోగ్యాన్ని బట్టి స్తుతించండి.

విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల మరియు చదువు, బిబియస్ తిరిగి ఆరంభించునట్లు, క్రమంగా మైక్రోప్రేయర్ సెల్స్ జరుగునట్లు ప్రార్థించండి.

**జేఎన్‌టీయూ కొండగట్టు:** 3వ, 4వ సెమిస్టర్ పరీక్షలను బట్టి, మంచి ఆరోగ్యం మరియు దేవుని నడిపింపును బట్టి స్తుతించండి.

2వ సం॥ సెమిస్టర్ పరీక్షా ఫలితాలు, విశ్వాసులందరి ఆత్మీయ ఎదుగుదల కొరకు ప్రార్థించండి.

**మెట్‌పల్లి:** ఇజియఫ్ క్రమంగా, అర్థవంతంగా జరుగుతున్నందుకు, ఉమెన్స్ డే సెలబ్రేషన్స్ మంచిగా జరిగినందుకు స్తుతించండి.

ఇజియఫ్ కమిటీ మీటింగ్, అవివాహిత మరియు నిరుద్యోగ గ్రాడ్యుయేట్స్, బ్రదర్ వివేక్ సివిల్స్ సిద్ధపాటు కొరకు ప్రార్థించండి.

**హుస్నాబాద్:** నూతనంగా ప్రారంభమైన ఇబియస్‌ను బట్టి, ఉమెన్స్ డే సెలబ్రేషన్స్ మంచిగా జరిగినందుకు స్తుతించండి.

ఇబియస్, బిబియస్‌లు, యంపిసిలు క్రమంగా జరుగునట్లు ప్రార్థించండి.

**శంకరపల్లి:** ఉమెన్స్ డే సెలబ్రేషన్స్ మంచిగా జరిగినందుకు, ఇజియఫ్ క్రమంగా జరుగుతున్నందుకు స్తుతించండి.

సిస్టర్ సునీత వివేక్ సుఖప్రసవం, జ్వరంతో బాధపడుతున్న సిస్టర్ సునీత కొరకు, పరీక్షలకు సిద్ధపడుతున్న విద్యార్థులందరి నిమిత్తం ప్రార్థించండి.

**పెద్దపల్లి:** ప్రతిరోజు ఉదయకాల ప్రార్థనలు క్రమంగా జరుగుతున్నందుకు, ఇజియఫ్ ఆరంభమైనందుకు స్తుతించండి.

ప్రతి కాలేజ్‌లో కాంటాక్ట్స్, ఇజియఫ్ క్రమంగా జరుగునట్లు ప్రార్థించండి.

**కరీంనగర్:** 'హర్ డే' ప్రోగ్రాం మంచిగా జరిగినందుకు, ప్రతిరోజు ఉదయకాల ప్రార్థనలు క్రమంగా జరుగుతున్నందుకు స్తుతించండి.

జరగనున్న డిపిసి, మే నెలలో జరగనున్న యల్‌టి కొరకు ప్రార్థించండి.

**కాటారం:** ఇమ్మాన్యుయేల్‌కు యంబిబిఎస్ సీట్ వచ్చినందుకు, దేవుని నడిపింపు, కాపుదలను బట్టి స్తుతించండి.

జరగనున్న పరిచర్య, యల్‌టి క్యాంపు, కొత్తపల్లిలో ఇబియస్ క్రమంగా జరుగునట్లు ప్రార్థించండి.

## వెస్ట్ తెలంగాణ

రీజినల్ కో-ఆర్డినేటర్: సహో. ఆర్. వినయ్ కుమార్
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్: నిజామాబాద్ – సహో. బి. విజయ్ కుమార్
మెదక్ – సహో. ఇమ్మాన్యుయేల్
స్టాఫ్:
సంగారెడ్డి – సహో.యన్.శ్రీనివాస్ & సహోదరి ఉష
కామారెడ్డి–సహో.సి.సిహెచ్.నాగరాజ్ & సహోదరి శాంతి

**సంగారెడ్డి:** క్రమంగా ఉదయం, సాయంత్రం స్త్రీల ప్రార్థనలు జరుగుతున్నందుకు, ఇంతవరకు అందరి భద్రత, సిస్టర్ మమతకు దేవుడనుగ్రహించిన ట్విన్స్‌ను బట్టి, మిషనరీగా స్టూడెంట్ దయాకర్ ఉత్తర భారతదేశం వెళ్ళినందుకు, ఇబియస్, బిబియస్‌లను బట్టి స్తుతించండి.

యంపిసిలు క్రమంగా జరుగునట్లు, విద్యార్థుల పరీక్షల కొరకు, ఎడినాయిడ్స్‌తో బాధపడుతున్న సిస్టర్ హేమ మరియు బ్రదర్ రవికిరణ్‌ల పాప అక్షియా గ్రేస్ కొరకు, సిస్టర్ వినోద మరియు బ్రదర్ నాగిరెడ్డి కుటుంబానికి దేవుడు బిడ్డను అనుగ్రహించునట్లు ప్రార్థించండి.

## UNIP Cell Prayer Points

1. To find suitable graduate members for the cell.
2. To identify different pockets and opportunities for URBAN ministry all over the state, especially in the Central Telangana region.
3. For ongoing morning prayers twice a month for Neighbours (first and last Friday).
4. For ongoing prayers for UNIP twice in a month.
5. For Students from Neighbors backgrounds to find Jesus during this Ramadaan fasting in their search for God.
6. To start Divisional level English Bible Studies in Hyderabad.

••••••••••••••

"ప్రార్థనకు సమాధానం రాలేదని విసిగిపోవద్దు. అయన ఆలస్యము చేస్తాడేమో కానీ, అలక్ష్యము చేయడు."



### ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు విజ్ఞప్తి

మే నెలలో వచ్చే ప్రార్థనాంశాలకు ఏప్రిల్ **15**వ తారీఖు లోపల ఇ.యు, ఇ.జి.యఫ్‌కు చెందిన ప్రాముఖ్యమైన రెండు స్తుతి మరియు రెండు ప్రార్థనాంశాలను మాత్రమే వివి ప్రేయర్ పాయింట్స్ లింక్ ద్వారా పంపించగలరు. రచనపై ఆసక్తి కలిగిన వారు తమ వ్యాసములు, కథలు, కవితలు editorvv2018@gmail.com కు పంపించగలరు.



# సిలువే నా శరణాయెనురా!

– చేగూడి శ్యామలా కృపారావ్

**మి**ట్ట మధ్యాహ్నం... ఒంటిని కాల్చే ఎండ. అంతవరకు నిర్మానుష్యంగా నిశబ్ధంగా ఉన్న దారి ఉన్నట్టుండి ఒక్కసారిగా నవ్వులు, కేకలు కొరడా దెబ్బల సవ్వడి, స్త్రీల ఏడ్పులతో కలకలంగా మారింది. ఏమిటి! హడావిడి అంటూ తిరిగి చూశాను. పెద్ద జనసమూహం మధ్య ఎవరో బరువైన సిలువ కొయ్యను మోస్తు వెళ్తూ, మోయలేకపోయినా... తప్పకుండా మోయాలనే తపన కన్పిస్తుంది. మోయలేక అడుగులు తడబడినప్పుడు రాకాసి ముళ్ళతో చేయబడిన కొరడాలు ఛెళ్ళు ఛెళ్ళున వీపును తాకుతున్నాయి. ఆ ముళ్ళు అతని శరీరాన్ని దున్నుతున్నాయి. అతని తలకున్న ముళ్ళ కిరీటం పడబోతుంటే అంతలోఎవరో పరుగెత్తుకొని వచ్చి దాన్ని తలకు అదిమి పెట్టి పడకుండా జాగ్రత్త చేశారు. ఆ క్రమంలో రక్తం చివ్వున బయటికి తన్నుకొని వచ్చింది. ఇంకెవరో కోపంగా పెద్దగా క్యాకరించి ముఖాన ఉమ్మేశారు. అది తుడుచుకోడానికి కూడా వీలు లేని పరిస్థితులు. ఆ ఎర్రటి ఎండలో అతని మెత్తటి పాదాల నుండి కారుతున్న రక్తపుధారలు ఆ కొండ రాళ్ళపై రక్తపు అడుగులను ముద్రించాయి.

కొందరు స్త్రీలు దూరాన నిలుచుండి ఈ ఘోరాన్ని చూడలేక విలపిస్తున్నారు. ఆయనను కొడుతూ, అపహాస్యం చేసేవారు మరికొందరు. ఇంతలో ఉన్నట్టుండి రాయి తట్టుకొని బోర్లా పడిపోయాడు. అతడు ఇంతవరకు మోస్తున్న సిలువ కూడా దబాల్న అతనిపై పడింది. లేకలేక తాపత్రయపడుతున్నాడు. ఎవరైనా తననులేపి తాగడానికి నీళ్ళు ఇస్తారేమో అన్నట్లు ఉన్నాయి ఆ చూపులు. అంతవరకు చూస్తున్న నేను ఇంక ఆగలేకపోయా... నా దాహం కోసం తెచ్చుకొన్న నీళ్ళను పరిగెత్తుకుంటూ వెళ్లి అతని నోటికి అందించా... ఎంతో ఆత్రంగా తాగాలనుకున్న అతని వీపుపై దెబ్బ... ఆ శబ్దానికే నా ఒళ్ళు జలదరించింది. ఇంకెవరోవచ్చి తాగుతున్న నీటిని కాళ్ళతో తన్నారు.

ఇంతకి ఎవరీయన! ఇంత శ్రమపడుతున్నాడు. ఏమి తప్పు చేశాడని ఈయనకు ఈ శిక్ష? అనుకున్న మనసులో. అలా అనుకున్నానో లేదో... సిలువను మోసుకుంటూ వెళ్తున్న ఆయన ఒక్కసారిగా తిరిగి నావైపు తేరిచూశాడు... ఆ చూపులు... అవును అంత శ్రమల్లోనైనా ఆ చల్లనైన చూపులు నీకోసమే ఈ శ్రమ, నా ప్రేమ అన్నట్టు ఉన్నాయి... ఆ చూపులు. అవును నా దోషాల ఫలితమే కదా ఈ శ్రమలు. నన్ను విడిపించడానికే కదా ఈ రక్తధారలు, ఈ క్రయధనం... ఈ త్యాగం.

ఒకొక్కటి గుర్తుకు రాసాగింది. ఆయనెవరో? అలా ఎందుకు భరించాల్సి వచ్చిందో... నా పాపాలు కడిగింది ఆ రక్తధారలే కదూ! నన్ను వెదికి పట్టి రక్షించింది ఆ చేతులే కదూ!

• • • • • • • • • •

ఈ హడావిడి జీవితంలో ఆ 'ఊసే' మరిచి పోయాను. ఆకర్షించే లోకం, లాలించి పాపం వైపు నడిపే స్నేహితులు అన్ని హంగులతో, రంగులతో చీకటి పాపాలతో మత్తెక్కించే సెల్‌ఫోన్. చదువు ఎప్పుడో అటకెక్కింది. 'పరిశుద్ధత' నా డిక్షనరీ నుండి తుడుచుపెట్టుకు పోయింది.

నా గోల్స్, టార్గెట్లు తుంగలో తొక్కేశాను. విపరీతమైన ట్రెండ్స్‌తో, అనురాగ రాహిత్యం, నిర్దయ, తల్లిదండ్రుల పట్ల అవిధేయత, దేవద్వేషం, సమస్త దుష్టత్వం, మత్సరం... ఇంకా ఒకొక్కటిగా గుర్తొస్తున్నాయి తనలోని లక్షణాలు. ఇట్టి కార్యములు చేయువారు మరణమునకు తగిన వారు అను దేవుని న్యాయ విధిని బాగుగా ఎరిగి ఉండి కూడా... చేయడం మానలేదే? అలా చేస్తున్న వారితో కూడా సమ్మతించి సంతోషంగా ఉన్నానే?

అయ్యో ప్రభువా! అందుకేనా మళ్ళీ మళ్ళీ శ్రమలు, నా కోసమే కదూ? పలుమార్లు నీకీ గాయాలు?

నీ నుండి దూరంగా వెళ్ళిపోయినా... నీ చల్లనైన చూపులు నన్ను వెంటాడుతూనే ఉన్నాయి.

గాయాల పాలైన నీ హస్తాలు చాచి నాకోసం ఎదురు చూస్తున్నావు కదూ? దేవా! దేవా! నన్ను క్షమించు. నీ రక్తధారలతో నా పాపాలు కడుగు.

నా దోషాలు పోవునంతగా నన్ను కడుగు. నీ రక్షణానందాన్ని మరలా నాలో పుట్టించు. నీ సన్నిధి నా నుండి తొలగి పోనీయ్యకు అంటూ మౌనంగా రోదిస్తూ ఆ కల్వరి దారిలో ఆ రక్త పాదాల ముద్రలను ముద్దాడా.

నా శ్రమలు, నేను పొందుతున్న హింసలు చూస్తూ బాధపడి ఏడుస్తూ కూర్చోవడం కాదు నాకు కావాల్సింది. లే... లేచి నిన్ను ఖాళి చేసుకొని నీ హృదయంలో నన్ను నింపుకొని నా సిలువ నెత్తుకొని నా యొద్ద నేర్చుకో. నన్ను వెంబడించు, నా కాడి తేలికైనది, సులువైనదన్న స్వరం మెలలగా, చల్లగానే కాదు చాలా పదునుగా నా హృదయాన్ని తాకింది.

భయంతో ఒక్కసారిగా కళ్ళు తెరిచి చూశా... ఎదురుగా పునరుత్థానుడైప యేసు క్రీస్తు నన్ను తాకి, లేపి... చిరునవ్వుతో, ప్రేమగా నన్ను తన అక్కున చేర్చుకున్నాడు. నా కర్తవ్యాన్ని మరొకసారి బోధించాడు.

**చేగూడి శ్యామలా కృపారావ్,**
**టీచర్ మరియు గ్రాడ్యుయేట్, ఎ.జి. జోన్**





# Delegating ministry to others

**- Ravi Kumar**

Dr. David Yonggi Cho tells of the early days in his church when he was doing everything. He ran his church like this for a number of years until he learned the lesson of delegation in a painful way. On one particular Sunday after preaching in two services, he held a baptismal service for around three hundred people. After that, he interpreted for another preacher, and toward the end of the message, he suffered a complete nervous break down. It took him a decade to recover. "For the next ten years, from 1964 to 1974, I felt as though I was dying every minute." For a few years, he could only preach for around ten minutes before he would collapse again. While Dr. Cho was hospitalized, he felt the Lord leading him to delegate the responsibility of pastoring the church to the new leaders in small groups.

Paul's instruction to Timothy was the wise Master Builder's wisdom for the management of the house of God: "Give the ministry away to others" (2 Tim 2:2).

## Five Great Contexts of Delegation in the Bible

### 1.For Pastoring

Ex 18:13-24 provides extraordinary insight into the development of the Leadership team over the newly formed Israelite nation.

#### A.Listening to wise counsel brings God's presence in our ministry

Moses had every reason not to listen the counsel of Jethro. The man had split the Red Sea. He had destroyed the entire Egyptian army, economy, agriculture,

and health of one of the most powerful nations in the world. All this he had done single handedly, but he was still meek enough to hear the counsel of his father-in-law, Jethro, who was just a farmer, running a little village. Jethro lived a godly life, but his accomplishments certainly didn't match those of Moses; Jethro had earned the respect of Moses, and he had the wisdom to guide the new leader.

B.Listening to our self brings damage and substandardness in the ministry

If we assume more responsibility than we are called to, we will not last. Moses thought he was the only one who could hear from God. It may be flattering to have people stand before Moses from morning until evening. However, that is not the will of God.

C.Listening to God brings God's will done in our ministry

Moses felt the Lord leading him to delegate the responsibility of leadership to capable leaders.

**2. For War**

Ex 17:9 shows the second great moment of delegation when Israel was under attack from Amalek.

A. Knowing our call at different times

Moses knew how to fight successfully and had been trained in the Egyptian courts in the art of war (Acts 7:22), yet this was not his calling at that time. His part was to stand before God for the people. Joshua was the man for the war. Moses chose the position of prayer for himself. This was a difficult choice. He ascended the mountain with the clear realization that everyone has a particular calling and place in God and His ministry. We must know what our particular calling is and do it.

B. Trusting People

Nancy Dornan said, "when you believe in people, they do the impossible". Sharing leadership with others requires greater levels of trust than we have previously placed in people. Moses trusted Joshua to select a team responsible for victory on behalf of the entire nation. A key man like Joshua selected others without much reference to the leader. Joshua won the battle.

C. Developing Leaders

Great leaders don't blame others; they train others. Leaders are developed not in class rooms, but on the field or job. Apprentice-style training reaps the greatest rewards.

**3. For Overseeing**

Num 11:11-14- Moses found that bearing the burden of the newly set free Israelites was too much to bear. They were weeping and complaining because they had no meat and only had manna they collected each morning. Moses felt completely inadequate for the task. God's answer was delegation. God directed Moses to distribute the burden among seventy other leaders. Moses gathered them and the Lord anointed them (Num 11:17). They carried the burden Moses had been shouldering alone. The weight of the project was removed from the single leader's shoulders and is shared by seventy other leaders.

**4. For Ministry Empowerment**

Matt 10:1 - This was an amazing moment in the life of the disciples. Immediately prior to this, Jesus saw hungry and thirsty people everywhere. The capacity to meet the need was too small when it was limited to just one person, even when that person was Jesus Himself. He empowered his disciples to do exactly what he was doing. The interesting point here is that after Jesus had given them this power,

the Scripture says, "Now, the names of the twelve apostles are..." (Matthew 10:2). They came as disciples and were empowered. They left as apostles. These men turned the world upside down.

**5. For Problem Solving**

Acts 6:3 - The selection of seven men of good reputation, full of the Holy Spirit and wisdom to solve a big problem of Hellenistic - speaking widows were being discriminated and neglected was an amazing decision. Once the seven leaders were chosen, the apostles laid hands on them, and these men not only sorted out the problem, but were also powerfully used by God to bring about revival in the early church. The most amazing thing about this is that, directly after the apostles had delegated authority and ministry to these men, the church did not just multiply; rather it "multiplied greatly" (v.7). God equips people with abilities beyond their training if their hearts are right toward Him.

## Making the Right Selection

Dr. Phil Pringle said “It is a mistake if we fail to delegate the ministry to new leaders, but probably an even more grievous mistake is to delegate important tasks to the wrong people”. Character, integrity and ethics should be intact and unquestionable in a true leader. This is what the ministry is built on – not on talent, style, skill, which all take second place to the godliness of a person’s life. God's principles remain unchanged. He builds His great church upon living people. Jesus is building His kingdom upon the living apostles, prophets, pastors, teachers, evangelists, and people of God. The following are the key qualities that we should look for in the new leaders.

**1. Don’t give people leadership to keep them in the ministry**

If people are giving off the impression that they will cause trouble or leave the ministry if we don’t give them leadership, it is an emotional blackmail. They will only cause deeper trouble for the ministry once they are appointed. They should have prior commitments to the Lord and ministry. People find it harder to change once they hold positions than when they do not have responsibilities.

**2. Teachability**

If people are unable to be taught, to receive teaching, or to implement counsel in their lives, they are basically useless for the work of God. Until this quality is in our lives, we have no capacity to grow and change. Without teachable spirits, we are unable to acquire the skills God gives for His work.

“Do you see a man wise in his own eyes? There is more hope for a fool than for him”(Prov 26:12). The belief in individual independence is increasing in society, it should not be same in the lives of believers especially in the leaders.

**3. Loyalty to the Leadership and the Organization**

They are to obey the leadership, decisions, ethos and principles of the organization. The one who can’t respect the leaders can’t run a ministry.

**4. Leaders must be predictable and regular**

People with unstable living



patterns can't be relied upon to be available when we need them.

**5. Faithfulness in little things**

"He who is faithful in what is least is faithful also in much; and he who is unjust in what is least is unjust also in much" (Luke 16:10). Faithfulness is being concerned with the least things. Large doors swing on little hinges.

**6. Faithfulness in money matters**

Luke 16:11 - Faithfulness in money matters proves a person can handle spiritual riches. God watches the way we pay our bills, spend our money, arrange priorities, and how we generate and handle money. He figures whether or not we are faithful on this basis.

**7. Consecration to God**

They should keep their lives clean and undefiled from the World and sacrifice their lives to God. They have to keep themselves separated to God and whatever He wants them to do. It is essential for leaders to model godly behaviour for others.

**8. Trustworthiness**

"But these also first be tested: then let them serve as deacons, being found blameless" (1 Tim 3:10). They are proven people who have executed given tasks well enough to be trusted. Proven people have submissive, teachable, cooperative, non critical attitudes. Once people have developed these traits, they become effective for God.

**9. Affinity and Unity**

The people we choose must display real unity with and affinity for the vision of the leaders and the ministry. We must not look for yes-man, but if a person has problems with the leaders or other members of the ministry, then obviously he or she will cause problems on the team and in the ministry. Great leaders don't live isolated from the team.

**10. Serving others**

To become a great leader, he or she must first become humble enough to serve others.

**Conclusion**

God has lofty reasons for raising leaders. Jesus raises up people as servants to Himself and as leaders of His people in order to fulfill His dream. He raises this army to lead His flock. He raises leaders to carry the plan of salvation to the world. He raises leaders to organize His people and His work in this world. The original leader of the church at Ephesus was the apostle Paul, who was succeeded by Priscilla and Aquilla (Acts 18:19), and then by the pastor Timothy (1 Tim 1:3). Tradition has it that the apostle John cared for the church in the later years of his life. Our God has brought a very good pattern of leadership; leadership succession and handing over and taking over leadership responsibilities in UESI ministry. Let us follow God's method and the example of the Apostles to prepare new leaders our successors, to hand over responsibilities to new leaders. Many of us could prevent disasters to our health, families and ministry if we could simply be prepared to share the burden of the call and leadership with others.

**Source:** " You the Leader" by Dr. Phil Pringle

**Ravi Kumar,** Staff, Hyderabad

# సిలువ సాక్షి భారతదేశ అపొస్తలుడు పరిశుద్ధుడైన తోమా



– రూత్ వినయ్

**భా**రతదేశంలో మొట్టమొదటి అతి పురాతనమైన చర్చ్ 'మలబార్ సెయింట్ థామస్ కెథడ్రల్' దీన్ని అపొస్తలుడైన తోమా క్రీ.శ.52లో నిర్మించాడు. ఈ చర్చ్ గురించి తెలుసుకోవలాంటే ముందుగా భారతదేశంలోనికి క్రైస్తవ్యం ఏవిధంగా వచ్చిందో తెలుసుకోవాలి.

యేసు క్రీస్తు 12మంది శిష్యులలో ఒకడైన తోమా గలిలయ సముద్ర తీరాన నివసించాడు. తోమా అనునది సిరియన్ పేరు అంటే "ట్విన్" (తోమాను గ్రీకులో డిడిమస్ అని మరియు ఫ్రెంచ్‌లో జుమాయు అని కూడా పిలుస్తారు). ఈయన తోమా, దిదుమగా పిలువబడేవాడు. తోమా అను మాటకు అరామిక్ భాషలో కవలలు అని అర్థము. దిదుమ అను మాటకు గ్రీకు భాషలో కవలలు అని అర్థము. కాబట్టి తోమా కవల పిల్లలలో ఒకరు అని బైబిల్ పండితుల అభిప్రాయం. మరికొందరు యిది ఆయన బిరుదు అని, అసలైన పేరు యూదా తోమా అని భావిస్తారు. అతని పుట్టుక వివరాలు తెలియవు. క్రీ.శ 72లో భారతదేశంలో ఈటెతో పొడిచి చంపబడినట్లుగా చరిత్ర తెలియజేస్తుంది.

అపొస్తలుడు, పరిశుద్ధుడైన తోమా గురించి చాలా తక్కువగా నమోదు చేయబడింది. ఇతడు బహుశా గలిలయలో ఒక సామాన్య కుటుంబంలో జన్మించి ఉండవచ్చు, కానీ అతను మత్స్యకారుడు అని ఎటువంటి సూచన లేదు. అతను యూదుడు, కానీ అతను క్రీస్తుకు అపొస్తలుడు ఎలా అయ్యాడనే దాని గురించి కూడా ఎటువంటి వివరము లేదు. ఏది ఏమైనప్పటికీ అతని వ్యక్తిత్వం ఇతర పన్నెండు మంది అపొస్తుల కంటె ఎక్కువగా యోహాను సువార్త లో మనకు స్పష్టంగా ఇవ్వబడింది. తోమా పేరు మత్తయి (10:3), మార్కు (3:18), లూకా (6:15) మరియు అపొస్తలుల కార్యాలు (1:13)లో కనిపిస్తుంది. కాని యోహాను సువార్తలో అతనిని ఒక ప్రత్యేకమైన విలక్షణమైన పాత్రను గమనిస్తాము. యోహాను తోమాకు బాల్యమిత్రుడు కావడం వల్ల తన సువార్తలో చాలా వివరంగా తోమా గురించి వ్రాసాడు.

తోమా విశ్వాసం లేకపోవడం వల్ల తరచుగా ఖండించబడతాడు, కానీ తాను అంతే ధైర్యం గలవానిగా ఉన్నాడు. ప్రమాదకరమైన సమయాల్లో యేసుకు అండగా

నిలబడడానికి సిద్ధంగా ఉన్నాడు. అదే సమయంలో అతను అవిశ్రాంతంగా సత్యాన్ని వెతకసాగాడు. ఆసక్తిగల పిల్లవాడిలా, అతను నిరంతరం ప్రశ్నలు అడిగేవాడు. మరియు, అతని అద్భుతమైన ఒప్పుకోలు, "నా ప్రభువా మరియు నా దేవా," అనేది పవిత్ర గ్రంథంలో యేసు యొక్క దైవత్వం యొక్క స్పష్టమైన ప్రకటన.

### తోమా, నమ్మకమైన అనుచరుడు

యెరూషలేము నుండి కొద్ది మైళ్ల దూరంలో ఉన్న యూదయలో అంతకుముందే మరణించిన లాజరును సందర్శించాలనే ఉద్దేశాన్ని యేసు ప్రకటించినప్పుడు ఏమాత్రము గుర్తింపు లేని వ్యక్తిగా అపాయకరమైన పరిస్థితులున్నప్పటికి, తోమా తన తోటి శిష్యులతో ఇలా అన్నాడు: "ఆయనతో కూడ చనిపోవుటకు మనమును వెళ్లుదమని తనతోడి శిష్యులతో చెప్పెను." (యోహాను 11:16). అతను రాళ్లతో కొట్టబడతాడనే భయంతో భయపడిన శిష్యులు యేసును వెళ్లకుండా చేయాలని తలంచినప్పుడు, పెంతెకొస్తుకు ముందు అపొస్తలులు తరచుగా వ్యక్తం చేయని ధైర్యసాహసాలతో తోమా తమ గురువు వద్ద ఉండడానికి ఇతరులను బహుగా ప్రోత్సహించాడు.

### తోమా, పరిశోధనాత్మక విద్యార్థి

యోహాను 14:1–5లో పరిశుద్ధుడైన తోమా ప్రభురాత్రి భోజన సంస్కారానికి ముందు అభ్యంతరం వ్యక్తం చేశాడు: "మీ హృదయమును కలవరపడనియ్యకుడి; దేవుని యందు విశ్వాసముంచుచున్నారు నాయందును విశ్వాస ముంచుడి. నా తండ్రి యింట అనేక నివాసములు కలవు, లేనియెడల మీతో చెప్పుదును; మీకు స్థలము సిద్ధపరచ వెళ్లుచున్నాను. నేను వెళ్లి మీకు స్థలము సిద్ధపరచినయెడల నేనుండు స్థలములో మీరును ఉండులాగున మరల వచ్చి నాయొద్ద నుండుటకు మిమ్మును తీసికొని పోవుదును.నేను వెళ్లుచున్న స్థలమునకు మార్గము మీకు తెలియునని చెప్పెను. అందుకు తోమా ప్రభువా, యెక్కడికి వెళ్లుచున్నావో మాకు తెలియదే; ఆ మార్గమేలాగు తెలియునని ఆయన నడుగగా...."

పన్నెండు మంది శిష్యులలో విలక్షణమైన ఆసక్తితో తోమా, యేసు తన మరణం మరియు పునరుత్థానానికి సంబంధించిన సూచనను తప్పుగా అర్థం చేసుకున్నాడు. తోమా యొక్క ఈ ప్రశ్న యేసు తన పరిచర్యలోని అత్యంత లోతైన మరియు కష్టమైన సత్యాన్ని బోధించే అవకాశాన్ని కలిగించింది. యేసు ఇలా అన్నాడు: (యోహాను 14:6) "నేనే మార్గమును, సత్యమును, జీవమును; నా ద్వారానే తప్ప యెవడును తండ్రియొద్దకు రాడు."

### తోమా, అనుమానించే అపొస్తలుడు

చివరిగా, మరియు మరింత ప్రముఖంగా, పరిశుద్ధుడైన తోమా యేసు తన పునరుత్థానం తర్వాత శిష్యులకు మేడగదిలో మొదటిసారిగా కనిపించినప్పుడు తోమా అక్కడ లేని విషయం గుర్తించబడింది. తోమా "...తక్కిన శిష్యులు మేము ప్రభువును చూచితిమని అతనితో చెప్పగా అతడు నేనాయన చేతులలో మేకుల గురుతును చూచి నా వ్రేలు ఆ మేకుల గురుతులో పెట్టి, నా చెయ్యి ఆయన ప్రక్కలో ఉంచితేనే గాని నమ్మనే నమ్మనని వారితో చెప్పెను." (యోహాను 20:25) అని చెప్పి ఇతరుల చెప్పిన వివరాలను తోసిపుచ్చాడు. ఎనిమిది రోజుల తర్వాత తోమా తన విశ్వాసాన్ని బహిరంగ పరిచాడు. అతను యేసు పాదాలపై పడి, "నా ప్రభువా, నా దేవా!" అన్నాడు. మరియు యేసు, " నీవు నన్ను చూచి నమ్మితివి, చూడక నమ్మినవారు ధన్యులని అతనితో చెప్పెను." (యోహాను 20:29). ఈ సంఘటనే "తోమా, అనుమానించే అపొస్తలుడు" అని పిలువబడటానికి దారితీసింది.

### తోమా సేవా జీవితం

మెసపతోమియానందున్న ఎదేస పట్టణములో తన సేవను ప్రారంభించిన తోమా అపోస్తలుడైన తద్దయితో కలిసి బబులోనుకు వెళ్ళాడు. అటు తర్వాత తాను మాత్రము ఒంటరిగా పారశీక దేశమందున్న అబియాబెనిలో సేవ చేయుటకు వెళ్ళాడు. ఆ కాలమందు ఐగుప్తు, పాలస్తీనా దేశముల మధ్య జరుగుచుండిన వ్యాపారమును బట్టి పరస్పర సంబంధాలుండేవి.

భారతదేశమును గురించి వినిన తోమా బయలుదేరి భారతదేశానికి వచ్చాడు. క్రీ.శ. 49 లో గాంధారమును (పంజాబ్) పరిపాలించిన రాజైన సంద పోరస్ దగ్గర కట్టడ నిపుణునిగా (Construction Engineer) చేరాడు. యువరాజైన ఘూట్ పోరస్ మరణించినప్పుడు తోమా యేసు నామంలో అతనిని తిరిగి బ్రతికించినందున సంద పోరస్ రాజు క్రీస్తును అంగీకరించాడు. తదనంతరం తోమా గాంధార సంఘమును శాంతియాస్ అను డీకన్(సంఘ కాపరి) చేతికి అప్పగించి, సోకోటిర అనే లంకకు వెళ్ళాడు. అక్కడ నుండి క్రీ.శ. 52లో వర్తక ఓడ ఎక్కి మలబార్ (కేరళ) సముద్ర తీరమందున్న గిరంగనూర్‌లో దిగాడు. అప్పుడు ముసిరీస్ అని పిలువబడిన ఈ ఓడరేవు కొచ్చిన్ (చెన్నై ప్రాంతం) సమీపమున ఉన్నది. తోమా పాలూరు, గిరంగనూరు, పారూర్, కొకమంగళం, కాయల్, నిరణం, కొల్లం అను ఏడు స్థలములలో సంఘములను స్థాపించాడు. ఈ సంఘములు తర్వాత మార్తోమా సంఘములు అని పిలువబడ్డాయి.

ఈ సంఘములను పరామర్శించుటకు యిద్దరిని అభిషేకించి వారికి బాధ్యతలను అప్పగించిన తర్వాత తోమా తూర్పు తట్టు ప్రయాణం చేసాడు. అనేక

ప్రాంతములు తిరిగి అనేకులకు సువార్తను ప్రకటించి క్రీస్తులోనికి నడిపించాడు.

**తోమా, ఆసక్తిలేని మిషనరీ**

తోమా యొక్క మిషనరీ కార్యకలాపాలకు సంబంధించిన వివరాలు నమ్మదగనివి కాదు కానీ చాలా విస్తృతంగా ఆమోదించబడిన నివేదిక ప్రకారం, అతను భారతదేశంలో సువార్తను ప్రకటించాడు. అతను మిషన్‌ను ప్రారంభించడానికి ఇష్టపడలేదు. ఆక్టా థోమే(Acta Thomae) ప్రకారం, అపొస్తలులు తమ మిషనరీ పరిచర్య కోసం ప్రపంచాన్ని విభజించారు మరియు భారతదేశానికి తోమా పంపబడ్డాడు. అయినప్పటికీ, తోమా తనకు తగినంత ఆరోగ్యం లేదని మరియు ఒక హెబ్రీయుడు భారతీయులకు బోధించలేడని తెలిపాడు; క్రీస్తు దర్శనం వచ్చినా కూడా అతని మనసు మార్చుకోలేదు. అప్పుడు క్రీస్తు ఒక వ్యాపారికి కనిపించాడు మరియు భారతదేశంలోని కొంత భాగాన్ని పాలించే రాజు అయిన తన యజమానికి బానిసగా తోమాను అతనికి విక్రయించాడు. తోమా భారతీయ రాజు కోసం శాశ్వతంగా ఉండేలా ఒక రాజభవనాన్ని నిర్మించడానికి ప్రతిపాదించాడని ఒక కథ సూచిస్తుంది. రాజు అతనికి డబ్బు ఇచ్చాడు, తోమా దానినంతా పేదలకు ఇచ్చాడు. తన పురోగతిని చూపించమని అడిగినప్పుడు, తోమా తాను నిర్మిస్తున్న భవనం భూమిపై కాకుండా స్వర్గంలో ఉందని వివరించాడు. అంతిమంగా, దేవుని చిత్తానికి కట్టుబడిన తర్వాత, తోమా బానిసత్వం నుండి విముక్తి పొందాడు. అతను కొత్త సంఘం కోసం విత్తనాలను నాటాడు, అనేక సంఘాలను ఏర్పాటు చేశాడు మరియు అనేక దేవాలయాలను నిర్మించాడు.

ఈ రోజు వరకు, పరిశుద్ధుడైన తోమా భారతదేశ అపోస్తలుడుగా గౌరవించబడతాడు. నిజానికి, భారతదేశంలోని పశ్చిమ మలబార్ తీరం వెంబడి క్రైస్తవుల జనాభా ఉంది, వీరు పరిశుద్ధుడైన తోమా ద్వారా నిజ దేవుని తెలుసుకొని విశ్వసించినట్లు పేర్కొంటారు. వారి సంప్రదాయం ప్రకారం అతను ఏడు దేవాలయాలను నిర్మించాడు, మద్రాసు సమీపంలోని “పెద్ద కొండ” (St. Thomas Mount) పై ప్రార్థనా సమయంలో బాణంతో హత్య గావించబడ్డాడు మరియు భారతదేశంలోని తూర్పు తీరంలోని మైలాపూర్‌లో ఖననం చేయబడ్డాడు. అంతిమంగా పరిశుద్ధుడైన తోమా అవశేషాలు ఇటలీలోని ఓర్టోనాకు పంపబడినట్లు చరిత్ర చెబుతుంది.

(పై వ్యాసం ఇంటర్నెట్ వనరుల నుండి సేకరించబడినది)

**రూత్ వినయ్,** గ్రాడ్యుయేట్, ప్రగతినగర్, హైదరాబాద్

••••••••••••••

## మార్చి ‘22 పజిల్ - 2 థెస్సలొనీకయులకు (1 - 3 అధ్యాయాలు)

**జవాబులు**

**అడ్డం**

1.దేవునిఎరుగనివారికి
6.నోటిమాటవలనైన
8.సాంగత్యముచేయకుడి
11.భ్రష్టత్వము
13.దుష్టత్వము
14.పనిచేయనొల్లని
16.నాశనపాత్రుడగు
18.ఎల్లప్పుడును

**నిలువు**

1.దేవుని ఆలయములో
2.నిలుకడగాఉండి
3.నోటియూపిరి
4.మేలుచేయుటలో
5.విశ్వసించిన వారందరి యందు
7.సముఖము
9.అక్రమముగా
10.యోగ్యులనియెంచబడు
12.సంపాదించుకొనిన
15.నిత్యనాశనం
17.గురుతు

**విజేతలు**

1. వై. సంతోష ఇమ్మాన్యుయేల్, సంగారెడ్డి 2. జ్యోతి, ఎల్‌బి నగర్ 3. కె. భద్రయ్య, మంచిర్యాల 4. మహేశ్వరి, స్టడీ సెంటర్



# అంతకు మించి

– పరం జ్యోతి



కాల్విల్ అనేది ఇంగ్లాండు దేశంలో ఒక చిన్న తండా. అందులో విలియమ్ వాల్ఫోర్డ్ అనే ఒక చిరు వ్యాపారి ఉండేవాడు. అతడు అంధుడు. కానీ కంఠత వాక్యాలు బోలెడన్ని వచ్చు అతనికి. అతనికి థామస్ సాల్మన్ అనే మంచి మిత్రుడు ఉండేవాడు. ఒక సారి విలియమ్ కూని రాగాలు తీస్తుంటే, థామస్ వేగంగా ఆ పదాలు రాసేస్కున్నాడు. తర్వాత ఆ కూని రాగాలే నేడు మనం ఎంతో ఇష్టంగా పాడుకునే "ఓ ప్రార్థన సుప్రార్థన" పాట అయింది!

హిట్లర్ గురువు ఫ్రెడరిక్ నీచే. "GOD IS DEAD" అనే ఆయన నినాదంతో యూరప్ అంతా ఊగిపోతున్న దినాల్లో బిల్ మరియు గ్లోరియా గైతర్ అనే నవ దంపతులకు దేవుడు ఒక కుమారుణ్ణి బహుమానంగా ఇచ్చాడు. ఈ భయంకరమైన దినాల్ని ఎదుర్కోవడం ఎలా ప్రభువా? నీవిచ్చిన ఈ కుమారుణ్ణి పెంచడం ఎలా ప్రభువా? అని చేసిన వారి కన్నీటి ప్రార్థనకు జవాబు – Because He Lives, I can face tomorrow అనే పాట. నమ్మశక్యంగా లేదు కదా!

భక్తుడైన యోహాను శిష్యుడు పోలికార్ప్ 65 సంవత్సరాల ముసలివాడు. యేసును దూషించు లేకుంటే చంపేస్తాం అని రోమన్ ప్రభుత్వం భయపెడితే "65 వసంతాలు కాపాడిన నా దేవుడు ఇంకో 65 జన్మలిచ్చినా ఇలాగే ఆయన కోసం చచ్చిపోతా" అని పాట పాడుకుంటూ చితిలో కాలిపోయాడు. ఎంత మధురం!

ఊహించలేనంత హోదా, పేరు, ధనం ఇస్తుంది రంగుల సంగీత ప్రపంచం.రా! నీకు గొప్ప భవిష్యత్తు ఉంది అని సంగీత దర్శకులు పిలిస్తే... ఒంటరిగా గిటార్ పట్టుకొని ఏడ్చుకుంటూ, "కలుషితమగు ఈ లోకం – కదిలెను నా కన్నులలో – మరణ శరీరపు మరులే – మెదిలెను నా హృదయములో – కల్వరిలో ఆదరించు – ఆదరించు ॥ నా ప్రియ యేసు రాజా – ఆదుకో నన్నెపుడు ॥" అంటూ దేవరాజు అన్న రాసిన పాట వర్ణనకు అందనిది.

పాట ఒక జీవితం కాదు. అంతకు మించి. యేసు మార్చిన జీవితాల్లో నుంచి పుట్టుకొచ్చే మహా వృక్షం అది. యేసు కోసం జీవించాలని తపించే ప్రతి విశ్వాసి గుండె చప్పుడు అది. యేసు కోసం ఎదురు చూసే లక్షల కొలది ప్రజల మజిలీ అది.

పాడటానికి శుద్ధ హృదయం ఒక్కటి చాలు. అది ఒక్కటి మాత్రమే చాలు. పాడు. ప్రభువు కోసం పాడు. నశించి పోతున్న ప్రజల కోసం పాడు. ప్రార్థనా పూర్వకంగా పాడు.


పై నాలుగు పాటల సందర్భాలు వేరు, వ్యక్తులు వేరు. కానీ, వారందరికీ ఉన్న ఒకే ఒక లక్షణం – కల్మషం లేని, విశ్వాసం గల హృదయం. అలా పాటలు రాయడానికి దేవుడు మనల్ని కూడా ప్రోత్సహిస్తున్నాడు. కొన్ని వందల సంవత్సరాల తర్వాత ఎవరినో స్పృశించాలని. దర్శించాలని. ఆదరించాలని. అది ఆయన నిత్య సంకల్పం. రాద్దాం.

వాన్ డివెంటర్ అనే ఉపాధ్యాయుడు ఒక పాట రాశాడు; తను రాసిన ఆ పాట తననే మార్చింది; తనను మార్చిన ఆ పాట అతను పాడుతున్నప్పుడు వేలమంది తమ జీవితాలను యేసయ్యకు సమర్పించుకున్నారు; అలా సమర్పించుకున్న వారిలో ఒక అబ్బాయి – చిరునామా అక్కర లేని ప్రపంచ సౌవార్తికుడు బిల్లీ గ్రాహం. ఆ పాట – I Surrender All.

దేవుడు మన జీవితాలను, మన పాటలను ప్రక్షాళన చేసి దీవించును గాక.

**పరం జ్యోతి,** ఆడియో విజువల్ డిపార్ట్‌మెంట్, యుఇయస్ఐ – తెలంగాణ

# ఏప్రిల్ '22 పజిల్
## కొలొస్సయులకు (1 - 4 అధ్యాయాలు)




**అడ్డం**

1. ఇది తండ్రికి అభీష్టమైనది. క్రీస్తు ద్వారా జరిగించబడెను.
5. సర్వమును ఆయన ద్వారా ఆయనను బట్టియు సృజింపబడెను. అందులో రెండవది.
6. వ్రాతరూపకమైన ఆజ్ఞల వలన మన మీద ఈ విధంగా నుండిన పత్రమును మేకులతో సిలువకు కొట్టాడు దేవుడు. (క్రింద నుండి)
7. -------------- దూరంగా ఉన్నను ఆత్మ విషయంలో పౌలు వారితో ఉన్నాడు.
9. సంభాషణ రుచిగలదిగాను --------- ను ఉండనియ్యుడి. (కుడి నుండి)
11. ఈ మాటల చేత మిమ్మును మోసపరచకుండునట్లు పౌలు ఒక సంగతి చెప్పెను.
13. పైనున్న వాటి మీదనే మనసు పెట్టుకోవాలి. వీటి పైన కాదు.
15. అన్యాయము చేసినవానికి తాను చేసిన అన్యాయము కొలది మరల లభించును. ఎందుకంటే దానిలో ఇది ఉండదు.
16. భార్యలను ప్రేమించాలి, కాని ఇది చేయవద్దు.
17. పిల్లలు అన్ని విషయములలో తల్లిదండ్రుల పట్ల ఇది చేయాలి. ఇది ప్రభువును బట్టి మెచ్చుకొనదగినది.

**నిలువు**

1. ఆయన శిరసైయున్నాడు, ఇద్దరికి. అందులో మొదటి వారు.
2. ప్రాచీన స్వభావమును పరిత్యజించాలి. మరి ఏం ధరించాలి? (జ్ఞానము కలుగు నిమిత్తం దానిని సృష్టించిన వాని పోలిక చొప్పున)
3. తన సన్నిధిలో ఇలా నిలువబెట్టుటకు ఆయన మాంసయుక్తమైన దేహమందు మరణము వలన సమాధానపరచెను. అందులో రెండవది.
4. భార్యలు భర్తకు ఇలా ఉండాలి. (క్రింద నుండి)
8. కుమారుని యందు పాపక్షమాపణ అనగా?
10. ఒక్క శరీరముగా పిలువబడితిరి గనుక సమాధానంగా ఉండాలి, మరియు ఎలా ఉండాలి?
12. సమస్త విధములైన జ్ఞానముతో క్రీస్తు వాక్యము సమృద్ధిగా ------------ .
14. ప్రార్థన చేయుట మానక -------- ను ఆత్మ సంబంధమైన వివేకము గలవారు కావాలని పౌలు ప్రార్థన.

వినోద నాగిరెడ్డి, ఫ్యాకల్టీ ఇన్ హిస్టరీ, తారా ప్రభుత్వ కళాశాల (ఎ), సంగారెడ్డి

# TREASURER'S REPORT

## కోశాధికారి కలం నుండి.....

ప్రియమైన **యుఇయస్ఐ-టియస్** కుటుంబ సభ్యులకు ప్రభుక్రీస్తు నామంలోశుభములు.

"ఇహమందు ధనవంతులైనవారు గర్విష్ఠులు కాక, అస్థిరమైన ధనమునందు నమ్మికయుంచక, సుఖముగా అనుభవించుటకు సమస్తమును మనకు ధారాళముగ దయచేయు దేవునియందే నమ్మికయుంచుడని ఆజ్ఞాపించుము.వారు వాస్తవమైన జీవమును సంపాదించుకొను నిమిత్తము, రాబోవు కాలమునకు మంచి పునాది తమకొరకు వేసికొనుచు, మేలుచేయువారును, సత్క్రియలు అను ధనము గలవారును, ఔదార్యముగలవారును, తమ ధనములో ఇతరులకు పాలిచ్చువారునై యుండవలెనని వారికి ఆజ్ఞాపించుము" (1 తిమోతికి 6:17-19). సాధారణంగా ధనం ఒంటరిగా రాక గర్వమును వెంట తీసుకొని వస్తుంది. చాలా జాగరూకతతో విశ్వాసులు ఉండవలసిన అవసరముంది. ధనముండవచ్చు కానీ గర్వం ఉండకూడదు. గర్వం కూడా ఒంటరిగా రాక నాశనమును తీసుకొని వస్తుంది. నాశనమునకు ముందు గర్వం నడచును. పడిపోవుటకు ముందు అహంకారమైన మనస్సు నడచును (సామె 16:18 ). ధనమునకు ఉన్న మరొక లక్షణం అది అస్థిరమైనది. "...ధనవంతుడైన సహోదరుడు తనకు కలిగిన దీనదశయందు అతిశయింపవలెను. ఏలయనగా ఇతడు గడ్డిపువ్వువలె గతించిపోవును. సూర్యుడు దయించి, వడగాలి కొట్టి, గడ్డిని మాడ్చివేయగా దాని పువ్వు రాలును, దాని స్వరూప సౌందర్యమును నశించును; ఆలాగే ధనవంతుడును తన ప్రయత్నములలో వాడిపోవును (యాకోబు 1;9-11). ధనవంతులైనవారికి ఉండవలిసిన లక్షణాలు - 1. దేవునియందే నమ్మికయుంచాలి 2. మేలు చేయువారైయుండాలి 3. సత్క్రియలు కలిగినవారిగా ఉండాలి 4. ఔదార్యము గలవారిగా ఉండాలి 5. పంచుకొనేవారిగా ఉండాలి. ఈ విధంగా అస్థిరమైన దానితో స్థిరమైన పునాది వేసుకోగలరు. దేవుడు మనలను మెండుగా దీవించుని గాక.

### స్తుతించండి

1. స్టాఫ్‌కు సకాలంలో 100% జీతములు ఇవ్వగలినదాన్ని బట్టి
2. ఈ ఆర్థిక సంవత్సరాన్ని ఎలాంటి లోటు లేకుండా ముగించగలిగిన దానిని బట్టి
3. ఈ ఆర్థిక సంవత్సర ఇంటర్నల్ ఆడిట్ పూర్తి చేయగలిగిన దానిని బట్టి
4. అనుగ్రహింపబడిన వాటర్ కూలర్‌ను బట్టి

### ప్రార్థించండి

1. స్టడీ సెంటర్ ఇంటర్నల్ రోడ్స్ మరియు మిగిలిన పనులు పూర్తవడం కొరకు
2. మహేశ్వరం ప్రాపర్టీ పనులకు అవసరమైన రూ. 5 లక్షల కొరకు
3. 2022 - 23 ఆర్థిక సంవత్సరంలో మన అవసరాలు తీర్చబడులాగున

ఇట్లు
క్రీస్తులో మీ సహోదరుడు
సురేష్ అర్జా

| UESI - TS MONTHLY REQUIREMENT - Rs. 8.7 Lacs. | | | |
|---|---|---|---|
| Mar-22 | | | |
| RECEIPTS | Rs. | PAYMENTS | Rs. |
| General Contribution | 7,00,030 | Field Staff Salaries | 4,83,131 |
| Staff Support | 80,200 | Office Staff Salaries | 1,32,558 |
| Staff Children Education | 50,000 | Missionary Upholders Trust | 8,650 |
| Staff Health Insurance | 50,000 | Repairs & Maintenance | 21,305 |
| | | UESI | 25,000 |
| | | NEGF | 3,000 |
| | | Bihar State Support | 16,000 |
| | | Gratuity Fund | 16,000 |
| | | Subsidy to Vidyarthi Velugu | 10,000 |
| | | Previous Deficit | 36,628 |
| | | Tr. To Staff Welfare Fund | 50,000 |
| | | Tr. To TSSC | 77,000 |
| | | Closing balance | 958 |
| Total | 8,80,230 | Total | 8,80,230 |
| OTHER FUNDS | | | |
| RECEIPTS | Rs. | PAYMENTS | Rs. |
| UESI (Support from EGF's) | 2,05,450 | UESI | 2,05,450 |
| Total | 2,05,450 | Total | 2,05,450 |

# నీ కోసమే ...



కల్వరి గిరిలోన సిల్వలో శ్రీ యేసు
పలు బాధలొందెను – ఘోర బాధలు పొందెను
నీకోసమే అది నీ కోసమే


1.పతివానికి రూపునిచ్చె – అతనికి రూపులేదు
పదివేలలో నతి ప్రియుడు – పరిహాసముల నొందినాడు
నీకోసమే అది నీ కోసమే

2.ధారగా రక్తంబు కారి – దాహము దాహమనెను
పారబోయబడి – పాపంబుగా చేయబడె
నీకోసమే అది నీ కోసమే

3.అందరి దోషము మోసి – పొందెను ఘోర వ్యాధి
నిలువెల్ల గాయాలు పొంది – విలువైన స్వస్థత నిచ్చే
నీకోసమే అది నీ కోసమే

4.వధ చేయబడు గొఱ్ఱెవలె – బదులేమీ పలుకలేదు
దూషించువారిని జూచి – దీవించి క్షమియించె జూడు
నీకోసమే అది నీ కోసమే

5.సాతాను మరణము గెల్చి – పాతాళమందు గూల్చి
సజీవుడై లేచినాడు – స్వర్గాన నిను జేర్చినాడు
నీకోసమే అది నీ కోసమే



Edited Printed and Published by Mr. Dasari Rajesh for UESI-TS Publication Trust,
H. No: 6 - 68/36, Jangampet Village, Jinnaram Mandal, Sangareddy District, Pin-502319
Printed at Marvellous Printers, Nallakunta, Hyderabad.
(For Private Circulation Only)